


KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక


TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 220 | ఆదివారం | 26 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల : 05


## మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో

# కేంద్ర నిర్ణయం సరైనదే

- మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావడం మంచిదేనన్న సీఎం
- దేశంలోని మహిళలంతా గట్టిగా సంకల్పించుకుంటే ఈ బిల్లు ఎలాగైనా అమలు అవుతుందని స్పష్టం
- లింగ సమానత్వంతో మహిళలకు సమాన అవకాశాలుంటాయన్న చంద్రబాబు



**అమరావతి**

మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్ర నిర్ణయం సరైనదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. లింగ సమానత్వం, మహిళలకు సమాన అవకాశం కల్పించేందుకు తీసుకువచ్చిన బిల్లు అని గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాయో అర్థం కాని పరిస్థితి నెలకొందని - మిగతా3లో



## అనవసరంగా

# లాగారు

- పుస్తక వివాదంపై నరవణె స్పందన
- రాహుల్‌పై పరోక్ష విమర్శలు
- ప్రచురణకు ముందే ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీపై వివాదం
- రక్షణ మంత్రిత్వశాఖ సూచనతో పుస్తకం నిలిపివేత
- ఇది ముగిసిన అధ్యాయమంటున్న మాజీ సైన్యాధ్యక్షుడు
- రాహుల్ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించిన నరవణె

## అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు

# లైన్‌క్లియర్

- ఫైల్‌పై ఆమోదముద్ర వేసిన గవర్నర్
- గత మూడేళ్లుగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై వివాదం
- ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాల ఫైల్‌పై గవర్నర్ సంతకం
- గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్




**హైదరాబాద్**

మంత్రి అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు లైన్‌క్లియర్ అయింది. ఎమ్మె ల్సీ అభ్యర్థిత్వాల ఫైల్‌పై గవర్నర్ సంతకం చేశారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. అయితే ఇప్పటికి గత మూడేళ్లుగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై వివాదం కొనసా గుతోంది. ఈ నెల 30లోగా ఎమ్మెల్సీ కాక పోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోతా రు. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వలు త్వరగా తీర్చాలని ఇటీవల సీఎం గవర్నర్‌ను కోరారు. గత సంవత్సరం అక్టోబరు 31న మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ - మిగతా3లో


# పాక్‌లో నీటి కొరత

- సింధూ నదీజలాలపై ‘దాయాది’ కాళ్ల బేరానికి రానుందా?
- పహల్గాం ఉగ్రదాడి తర్వాత సింధూ జలాల ఒప్పందాన్ని నిలివేసిన భారత్
- నీటి కొరతతో భారత్‌తో చర్చలకు వచ్చే యోచనలో పాకిస్థాన్



# మోదీ, మమత ఇద్దరూ ఒక్కటే

- వారు ధనవంతులకే సాయం చేస్తారు
- దేశంలో రెండు సిద్ధాంతాల మధ్య పోరాటం జరుగుతోంది-
- కాంగ్రెస్‌కు ఐకమత్యం, సోదరభావం ఉంది
- కానీ బీజేపీకి విద్వేషం ఉంది
- మోదీ, మమతపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ





# మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తత..

- సీఎం నివాసం వద్దకు ర్యాలీకి నిరసకారులు యత్నం
- ఏప్రిల్ 7న బిష్ణుపూర్ జిల్లాలో ఒక వ్యక్తి ఇంటిపై మోర్టార్ దాడి జరిగినట్లు అనుమానం
- ఇంఫాల్‌లో మణిపూర్ సమగ్రతా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



## ఆర్టీసీ విలీన ప్రక్రియ

# పూర్తి చేస్తాం

- ఆర్టీసీ విలీనం గురించి ఎన్నికల అజెండాలో పెట్టాం
- తెలంగాణ ప్రభుత్వంలో టీజీఎస్‌ఆర్టీసీ విలీనంపై మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం
- కవిత రాజకీయ పార్టీపై స్పందించిన పొన్నం

**హైదరాబాద్**

టీజీఎస్‌ఆర్టీసీ విలీనం గురించి ఎన్నికల అజెండాలో పెట్టామన్న తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇన్నాళ్లు వేచిచూడాల్సి వచ్చిందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్య పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉందని స్పష్టం చేశారు.
ప్రేరేపితం వల్లనో మరిదేని - మిగతా3లో

## బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మను

# కోల్పోయింది



- కవిత కొత్త పార్టీ.. ‘తెలంగాణ రాష్ట్ర సేన’ ఆవిర్భావం..
- కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు
- తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన కవిత
- కేసీఆర్ మారిపోయారని, ఆయన మన మనిషి కాదంటూ తీవ్ర విమర్శలు
- సామాజిక తెలంగాణే లక్ష్యమని, రెండేళ్లలో అధికారంలోకి వస్తామని ధీమా
- తప్పకుండా తెలంగాణకు ముఖ్యమంత్రిని అవుతానని స్పష్టం చేసిన కవిత

**హైదరాబాద్**

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షురా లు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించారు. ‘తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)’ పేరుతో తన పార్టీని ప్రకటించి, రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆమె పార్టీ పేరును, జెండాను ఆవిష్కరించారు. పసుపు, ఆకుపచ్చ, నీలం రంగులతో కూడిన జెండా మధ్యలో తెలంగాణ మ్యాప్, దా నిపై టీఆర్ఎస్ అనే అక్షరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సభలో కవిత మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ, దాని నాయ కత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. - మిగతా3లో



# ఆప్ ప్రస్తుత దుస్థితికి పార్టీ అధిష్ఠానానిదే పూర్తి బాధ్యత

- ఆమ్ ఆద్మీ పార్టీని రాఘవ్ చడ్డా సహా ఏడుగురు ఎంపీలు వీడడంపై స్పందించిన సామాజిక కార్యకర్త అన్నా హజారే
- నాయకులు పార్టీని ఎందుకు వీడుతున్నారో పార్టీ అధినాయకత్వాలు తప్పక ఆత్మపరిశీలన చేసుకోవాలని వెల్లడి

# హోంమంత్రి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేవిగా ఉన్నాయి

- హింసను ప్రేరేపించే వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రిపై కేసు వేస్తాం
- అలాంటి వ్యాఖ్యలతో బెంగాల్‌లో గెలువాలనుకుంటే ఎప్పటికీ గెలువలేరు
- బెంగాల్ ప్రజలు అలాంటి వ్యాఖ్యలను ఏమాత్రం అంగీకరించరు
- అసెంబ్లీ ఎన్నికల తర్వాత బెంగాల్‌లోని టీఎంసీ గూండాలను తలకిందులుగా వేలాడదీస్తాం



# బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయింది

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మను పూర్తిగా కోల్పోవడం వల్లే తాను కొత్త పార్టీ పెట్టాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ఉద్యమ నాయకుడైన కేసీఆర్ అభివృద్ధి రథం గాడి తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన కొన్ని తప్పుల్లో భాగస్వామినేనని అంగీకరిస్తూ, ఇప్పుడు ఆ తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు.

"ప్రస్తుతం ఉన్న కేసీఆర్ ఒకప్పటి కేసీఆర్ కాదు. ఆయన 'మర మనిషి'గా మారిపోయారు, మన మనిషి కాదు. ఆయన గుంట నక్కల చేతిలో ఖైదీగా మారారు" అంటూ కవిత తన తండ్రిపై సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రజలు కష్టాల్లో ఉంటే కేసీఆర్ పట్టించుకోవడం లేదని, అధికారం ముందు మమకారం తగ్గిపోయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తాను హెచ్చరించినా, తనను పక్కనపెట్టి 'పందికొక్కులను' అందలం ఎక్కించారని మండిపడ్డారు. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసి మంచి పని చేశారని, ఇప్పుడు తన రాష్ట్రం కోసం స్వేచ్ఛగా పోరాడతానని అన్నారు.

సామాజిక తెలంగాణ సాధనే తమ పార్టీ లక్ష్యమని కవిత ప్రకటించారు. రాష్ట్రంలోని మూడున్నర కోట్ల మందికి 'అమ్మ'గా మారి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తాము ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని, రెండేళ్లలో కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాను తెలంగాణకు ముఖ్యమంత్రిని అవుతానని స్పష్టం చేశారు. పార్టీ ప్రకటనకు ముందు కవిత తన బంజారాహిల్స్ నివాసంలో సర్వమత ప్రార్థనలు చేసి, గన్ పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.

**కేసీఆర్ ఒక మర మనిషి అంటూ ఘాటు వ్యాఖ్యలు**

తెలంగాణ రాజకీయ యవనికపై ఒక భారీ విస్ఫోటనం సంభవించింది. బీఆర్ఎస్ పార్టీకి కొంత కాలం క్రితం రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత, తెలంగాణ రాజకీయాల్లో తన ప్రయాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. తన తండ్రి కేసీఆర్ పైనే తిరుగుబాటు జెండా ఎగురవేసి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా జనసముద్రం సాక్షిగా ఆమె తన కొత్త పార్టీ 'తెలంగాణ రాష్ట్ర సేన' (౧=ా) పేరును ప్రకటించి, రాజకీయ వర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఈ బహిరంగ సభలో బీఆర్ఎస్ ను కవిత పూర్తిగా టార్గెట్ చేశారు. కేసీఆర్ నేతృత్వంలోని ఉద్యమ రథం దారితప్పిందని, సామాజిక తెలంగాణ రథచక్రం ఎక్కడో విరిగి ముక్కలైందని ఆమె ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 ఏళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కేసీఆర్ ను ఉద్దేశించి కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు.. "కేసీఆర్ గారు ఇప్పుడు మన మనిషి కాదు.. ఆయనో మరమనిషి. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన బయటకు రారు. తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్ పూర్తిగా కోల్పోయింది" అని కవిత అన్నారు. ప్రజలకు ఏ చిన్ని కష్టం వచ్చినా ఆనాటి కేసీఆర్ బయటకు వచ్చేవారని... ఈనాటి కేసీఆర్ ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో చేనేత కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో వారి కోసం కేసీఆర్ జోలె పట్టిన సందర్భాన్ని కవిత ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేసీఆర్ లో మార్పు వస్తుందేమోనని తాను చాలా కాలంగా ఎదురు చూశానని... ఆయనలో మార్పు రాకపోగా, తననే పార్టీ నుంచి సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆత్మను కాపాడేందుకే తాను కొత్త పార్టీ పెట్టానని చెప్పారు.




**'పాంచజన్యం' శంఖం పూరించిన కవిత**

1. ఉచిత విద్య :
రూపాయి భారం పడకుండా ఎంతవరకైనా ఉచిత విద్య బాధ్యత తీసుకుంటాం

2. ఉచిత వైద్యం :
ఏ వ్యాధి వచ్చినా ఒక్క రూపాయి ఖర్చు కాకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది

3. రైతే రాజు :
రైతే రాజు నినాదంతో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేక అధికారి సేవలు

4. ఉపాధి :
యువతకు బ్యాంకులతో సంబంధం లేకుండా రూ.20 కోట్ల వరకు ఆర్థిక సాయం
యూత్ ఎంపవర్‌మెంట్ గ్రూపుల ఏర్పాటు
ప్రభుత్వం వచ్చాక తొలి ఏడాది ఒకేసారి 4 లక్షల ఉద్యోగాల భర్తీ
2014 జూన్ 2 కటాఫ్‌తో ఉద్యమకారులకు లక్ష ఉద్యోగాలు
ఉద్యమకారులకు సూపర్ న్యూమరరీ పోస్టులు

5. సామాజిక తెలంగాణ :
బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలకు న్యాయం
బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం

**ఉద్యమం నుంచి సస్పెండ్ వరకు**

తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన కవిత, తెలంగాణ జాగృతి పేరిట వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. 2014లో నిజామాబాద్ నుంచి టీఆర్ఎస్ తరపున లోక్‌సభకు ఎన్నికైన ఆమె, 2018లో ఓటమి పాలయ్యారు. అనంతరం రెండు దఫాలు నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్, బెయిల్ తదనంతర పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు, విధానాలతో కవిత విభేదిస్తూ వస్తున్నారు. నేతలు, పార్టీపై బహిరంగ విమర్శలు చేయడంతో 2025 సెప్టెంబర్ 2న ఆమెను పార్టీ సస్పెండ్ చేసింది. ఆ మరుసటి రోజే బీఆర్ఎస్ పార్టీకి, శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేశారు.

**అన్ని వర్గాల కోసం పని చేస్తాం**

జాగృతి జనం బాట పేరిట క్షేత్రస్థాయిలో పర్యటించిన కవిత, కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తామని మార్చి 27న శ్రీరామనవమి సందర్భంగా అధికారిక ప్రకటన చేశారు. సర్వోదయ, సామాజిక తెలంగాణ లక్ష్యంగా రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అందరికీ ఫలాలు అందట్లేదని, ప్రజల ఆశయాలు నెరవేరడం లేదంటున్న కవిత, అన్ని వర్గాల కోసం పని చేస్తామని చెప్పారు. అమరవీరుల ఆశయాల సాధన కోసం పని చేస్తామని, ఉద్యమకారులను కలుపుకొని పోతామని కవిత చెప్పారు. వివిధ ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, భావ సారూప్యత కలిగిన రాజకీయ పార్టీలతో కలిసి పని చేస్తామని వెల్లడించారు.

# నేటి నుంచి జనగణన

-మొదటిపేజీ తరువాయి

సంవత్సరం ఫిబ్రవరి నుంచి వ్యక్తిగత సమాచారం సేకరిస్తామని అన్నారు. ఇళ్ల గణన కోసం బ్లాకులుగా విభజించి ఎన్యుమరేటర్లను కేటాయిస్తామని, వచ్చే నెల 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి మార్కు చేస్తారని, ప్రతి భవనంలో ఎన్ని ఇళ్లు ఉన్నాయనేది మార్కు చేస్తారని పేర్కొన్నారు.

**నివాసాల మార్కింగ్ పూర్తి అవుతుంది**

నేటి నుంచి మే 10 వరకు తెలంగాణలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఉంటుందన్న భారతి హోళికేరి సెల్ఫ్ ఎన్యుమరేషన్ కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేశామని తెలిపారు. ౦వ.ఎవఅంబం.ౖశీజ.ఱఅ పోర్టల్‌లో సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు వీలు కల్పించామని, 15 రోజులపాటు సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమం ఉంటుందన్నారు. మొదటిసారి డిజిటల్ రూపంలో జనాభా లెక్కల సేకరణ చేస్తున్నామని, ప్రజలు స్వతహాగా వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ 16 భాషల్లో అందుబాటులో ఉంటుందని, సమాచార భద్రతపై ఎలాంటి భయాందోళన చెందవద్దని సూచించారు. జనగణనతో పాటే కులగణన ఉంటుందని, తొలివిడతలో ఇళ్లకు సంబంధించిన వివరాల నమోదు ఉంటుందని, మే 11 నుంచి జూన్ 19 వరకు నివాసాలపై మార్కింగ్ చేస్తామని, మూడు, నాలుగు రోజుల్లో నివాసాల మార్కింగ్ పూర్తి అవుతుందని వివరించారు.

**ఎక్కడ ఉన్నా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చు**

తొలి విడత గణన, స్వీయ ధ్రువీకరణ వివరాలు వెల్లడించిన భారతి హోళికేరి సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో 33 ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ తర్వాత రెండో దశలో ఎన్యుమరేటర్ ప్రతి ఇంటికీ వస్తారని అన్నారు. 33 ప్రశ్నల్లో 27 ప్రశ్నలకే ప్రజలు జవాబు ఇవ్వాల్సి ఉంటుందని, భారతి హోళికేరి మిగతా 6 ప్రశ్నలకు ఎన్యుమరేటర్ ఇంటికి వస్తే వివరాలు చెప్పాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ తప్పనిసరి కాదని, ఆప్షన్ మాత్రమేనని అన్నారు. దేశంలో ఎక్కడ ఉన్నా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

**తొలి విడత ఇళ్ల గణన ఉంటుంది**

జనగణన కోసం 1855 నంబర్‌తో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామని, ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు హెల్ప్‌లైన్ సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. తొలి విడతలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా జనాభా లెక్కల సేకరణ చేస్తామని, జీహెచ్ఎంసీ కోర్ అర్బన్ పరిధిలోని వార్డుల్లో వివరాల సేకరణ చేస్తామని, జీహెచ్ఎంసీలోని 61 సర్కిళ్లలో ఛార్జ్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. వచ్చే నెల 11 నుంచి జూన్ 19 వరకు తొలి విడత ఇళ్ల గణన ఉంటుందని వివరించారు. "రేపటి నుంచి మే 10 వరకు తెలంగాణలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేశాం. ౦వ.ఎవఅంబం.ౖశీజ.ఱఅ పోర్టల్‌లో సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు వీలు కల్పించాం. 15 రోజులపాటు సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమం ఉంటుంది. మొదటిసారి డిజిటల్ రూపంలో జనాభా లెక్కలు సేకరిస్తున్నాం. ప్రజలు స్వతహాగా వివరాలు నమోదు చేసుకోవచ్చు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ 16 భాషల్లో అందుబాటులో ఉంటుంది"

# మే 1 నుంచి ప్రభుత్వ నిర్వహణలోకి రానున్న హైదరాబాద్ మెట్రో

హైదరాబాద్ మెట్రో రైలు విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మే 1 నుంచి ప్రభుత్వ నిర్వహణలోకి హైదరాబాద్ మెట్రోరైలు రానుంది. ఈమేరకు హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణకు ప్రభుత్వం కమిటీ వేసింది. సీఎస్ రామకృష్ణారావు ఛైర్మన్‌గా మెట్రోరైలు కమిటీ ఏర్పాటు చేయగా హెచ్ఎంఆర్ఎల్ నిర్వహణకు 10 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. హెఎంఆర్ఎల్ ఎండీగా ఐఏఎస్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్ బాధ్యతలు తీసుకోనున్నారు. హెచ్ఎంఆర్ఎల్ డైరెక్టర్లుగా జయేశ్‌రంజన్, వికాస్‌రాజ్, సందీప్ కుమార్ సుల్తానియా, శివధర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, జితేశ్ వి.పాటిల్ ఉండగా హెచ్ఎంఆర్ఎల్ జాయింట్ ఎండీగా శివేంద్రప్రతాప్ నియామకమయ్యారు.

**మెట్రో ఈక్విటీ కొనుగోలుకు రూ.13,615కోట్లు కావాలి**

ఈ నెలాఖరులోగా(ఏప్రిల్) హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు స్వాధీనానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చకచకా అడుగులు వేస్తోంది. ఈ మేరకు మొదటి దశ స్వాధీనానికి అవసరమైన టువంటి ప్రక్రియకు సంబంధించి జీవో నం.127ను మెట్రో పాలిటన్ ప్రాంతం, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్ శుక్రవారం జారీచేశారు. ఎల్అండ్‌టీకి ఉన్న 100 శాతం ఈక్విటీ వాటా కొనుగోలు చేయడం, ఐఆర్ఎఫ్‌సీ నుంచి లోన్, ఒప్పందాల అమలు, ఇతర అంశాలతోపాటు కేబినెట్ సబ్‌కమిటీ చేసిన సిఫార్సులతో హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్) ఎండీ పలు ప్రతిపాదనలు చేశారు. వీటిపై గురువారం కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాల మేరకు తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. టేకోవర్‌కు సంబంధించి షేర్ పర్చేజ్ అగ్రిమెంట్, ఐఆర్ఎఫ్‌సీ నుంచి లోన్?, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అండర్‌టేకింగ్ లేఖ, ప్రభుత్వ గ్యారంటీ, ఆర్‌బీఐ (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) నుంచి డైరెక్ట్ డెబిట్ మాండేట్, రుణ టర్మ్‌షీట్, త్రైపాక్షిక ఒప్పందం, హెచ్ఎండీఏ నుంచి ఈక్విటీ నిధుల సమీకరణతోపాటు పలు అంశాలను ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మెట్రో ప్రాజెక్టు స్వాధీన ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన షేర్ పర్చేజ్ అగ్రిమెంట్, త్రైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేసేందుకు హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్(హెచ్?ఎంఆర్?ఎల్) ఎండీకి ప్రభుత్వం అనుమతిచ్చింది. రూ.13,615 కోట్ల రుణం మంజూరుకు సంబంధించి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) టర్మ్‌షీట్‌ను సర్కారు ఆమోదించింది. లావాదేవీని పూర్తి చేసేందుకు గ్యారంటీ పత్రాలు, అండర్‌టేకింగ్ లేఖ, డెబిట్ మాండేట్‌లపై సంతకం చేయడానికి ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి లేదా ఆయన నియమించిన అధికారికి అధికారం ప్రభుత్వం ఇచ్చింది. స్వాధీనం చేసుకునే ప్రక్రియలో భాగంగా సంబంధిత పక్షాలతో ఎల్అండ్‌టీ సంస్థ, ఐఆర్ఎఫ్‌సీ, ఐడీబీఐతో కలిసి ఎస్క్రో అకౌంట్‌లు తెరవడానికి, ఒప్పందాలు చేసుకోవడానికి అనుమతిని మంజూరు చేసింది. ప్రాజెక్టు ఈక్విటీ కోసం సుమారు రూ.1,385 కోట్లను హెచ్ఎండీఏ(హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ద్వారా సమీకరణకు ఆమోదించింది. మెట్రో సిబ్బంది నియామకానికి సంబంధించి ఎల్అండ్‌టీతో ఒప్పందానికి, ఇతర ఒప్పందాలు, పత్రాలపై సంతకం చేసేందుకు హెచ్ఎంఆర్ఎల్ ఎండీకి అధికారాలను అప్పగించింది. ఈక్విటీ మొత్తం రూ.2 వేల కోట్ల కంటే తక్కువగా ఉన్నందువల్ల కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ప్రస్తావన లేకుండానే లావాదేవీని కొనసాగించేందుకు హెచ్ఎంఆర్ఎల్‌కు అనుమతి ఇచ్చింది



## మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్ర నిర్ణయం సరైనదే

-మొదటిపేజీ తరువాయి

ఆక్షేపించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50 శాతం మేర సీట్లు పెరుగుతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బిల్లుతోనే మహిళలకు సమాన అవకాశాలు: ప్రముఖ మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ ముంబయిలో అందించే ప్రతిష్ఠాత్మక ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు మహిళా రిజర్వేషన్ బిల్లు, జనాభా గురించి ప్రసంగించారు. మహిళలకు, పురుషులకు ఎక్కువ అవకాశాలు దక్కి ఉండేవన్న చంద్రబాబు, మహిళలు అవకాశాలు కోల్పోయారని మండిపడ్డారు. దేశంలోని మహిళలంతా గట్టిగా సంకల్పించుకుంటే ఈ బిల్లు ఎలాగైనా అమలు అవుతుందని తేల్చి చెప్పారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయన్నారు. ప్రధాని మోదీ ప్రగతిశీల ఆలోచనలు ఉన్న నాయకుడని కొనియడారు. అంతేకాకుండా నిబంధనల్ని సరళీకృతం చేయటం, పెట్టుబడుల్ని ప్రోత్సహిస్తున్నారని వివరించారు. పెట్టుబడులకు ప్రోత్సాహం అందిస్తేనే సంపద సృష్టి జరుగుతుందన్నారు. జనాభా ఉన్న దేశాలే సంపన్న దేశాలు: దాదాపు 3 దశాబ్దాల క్రితం జనాభా నియంత్రణను గట్టిగా అమలు చేశామని, ఇప్పుడు జనాభా కొరతను ఎదుర్కొంటున్నామని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జనాభా నిర్వహణ ప్రక్రియను చేపట్టాలనే పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ రూపొందించామని సీఎం తెలిపారు. డబ్బులు ఉంటే పరిశ్రమలు, ప్రాజెక్టులు పెట్టవచ్చునన్న చంద్రబాబు, భవిష్యత్తులో జనాభాను సాధించలేమని వ్యాఖ్యానించారు. భారత ఫెర్టిలిటీ రేటు 1.9, ఏపీలో అది 1.5 మాత్రమే ఉందని అందుకే ఈ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. భవిష్యత్తులో జనాభా ఉన్న దేశాలే అత్యంత సంపన్న దేశాలుగా మారతాయని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే ఏపీలో పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీని తీసుకువచ్చి, అమలు చేయాలని నిర్ణయించామని, ఎకనామిక్ టైమ్స్ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ అవార్డు: అదే విధంగా టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడంపై సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ అవార్డు ద్వారా ఏపీకి మరికొన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఏపీలో అనుమతుల వేగాన్ని పారిశ్రామికవేత్తలు గుర్తించాలని కోరుతున్నానన్నారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో విస్తృత అవకాశాలున్నాయని పేర్కొన్నారు. దేశంలో సంస్కరణలు అమలవుతున్నాయి, ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని సీఎం వివరించారు. పెట్టుబడులకు కూడా ఇది మెరుగైన సమయమన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌తో సుపరిపాలన సాధ్యమని తెలియజేశారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమి సేవలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు.

## అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు లైన్‌క్లియర్

-మొదటిపేజీ తరువాయి

మైనార్టీ సంక్షేమ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నెల 30వ తేదీతో ఆయనకు ఆరునెలల గడువు ముగియనుంది ఆయన మంత్రిగా కొనసాగాలంటే ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి ఆరునెలలలోపు శాసనసభ లేదా శాసనమండలిలో సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇటీవల సీఎం లోక్?భవన్?లో గవర్నత్‌లో ప్రత్యేక సమావేశమైన విషయం తెలిసిందే. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్?, అజారుద్దిన్ పేర్లను రాష్ట్ర మంత్రివర్గం ఇదివరకే ఆమోదించి పంపగా దస్త్రం లోక్?భవన్?లో పెండింగ్?లో ఉంది. ఇదే విషయంపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, అడ్వొకేట్? జనరల్? ఎ.సుదర్శన్‌రెడ్డి గవర్నర్‌ను కలిసి వివరించిన విషయం తెలిసిందే.

**గవర్నర్ ఆమోదంతో లైన్ క్లియర్**

అయితే ఈ సమావేశానికి ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కాలిసి గవర్నర్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక భేటీ నిర్వహించడంతో ప్రాదాన్యత సంతరించుకుంది. అయితే గవర్నర్ వెంటనే తమ ఆమోదం తెలుపుతారా అదనపు సమాచారం కావాలని ప్రభుత్వాన్ని కోరతారా? అనే సందేహాలు ఉండేవి. చివరిగా గవర్నర్ ఆమోదంతో అందరి సందేహాలు తొలగిపోయాయి.

**అసలేం జరిగిందంటే ?**

అయితే తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్ 2024 ఆగస్టు 16న ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆయనతో ప్రమాణం చేయించారు. ఆయన గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టారు.

**గతంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యలు**

అయితే ఆయనను ఎమ్మెల్సీగా నియమిస్తూ తెలంగాణ గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఆయనను ఎమ్మెల్సీగా నియమిస్తూ 2024 జనవరి 27న జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను రాష్ట్ర హైకోర్టు అప్పట్లో కొట్టివేసింది. ఆ ఉత్తర్వులను ఆయన సుప్రీం కోర్టులో సవాల్ చేయలేదని, అందువల్ల 2024 ఆగస్టు 14న సుప్రీం కోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల కారణంగా ప్రయోజనం పొందే అర్హత వారికి లేదని ధర్మాసనం స్పష్టం చేసింది.

**వాటిని పరిగణలోకి తీసుకుని మధ్యంతర ఉత్తర్వులు**

నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసే సమయంలో కొంత పొరపడ్డామని, గవర్నర్? ఇకమీదట ఏదైనా కొత్త నియామకాలు చేపడితే అవి కోర్టు తుదితీర్పునకు లోబడి ఉంటాయని చెప్పడం తమ ఉద్దేశం అని తెలిపింది. తప్పితే, ఇదివరకే చేసిన సిఫార్సులను అమలు చేయడం కాదని పేర్కొంది. అందువల్ల హైకోర్టు తీర్పును సవాల్? చేస్తూ దాఖలైన పిటిషన్లను పరిగణనలోకి తీసుకుని మధ్యంతర ఉర్వులను సవరిస్తున్నట్లు ప్రకటించింది.

**సుదీర్ఘ నిరీక్షణ అనంతంలిం గవర్నర్ ఆమోదం**

తర్వత 2025 ఆగస్టు 30న రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేసే ప్రక్రియను చేపట్టింది. దీనిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరామ్, మహమ్మద్ అజారుద్దీన్ పేరును గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేసింది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వీరి నియామక ఫైళ్లపై సంతకం చేశారు. ఎట్టకేలకు గవర్నర్ ఆమోదముద్ర పడటంతో ఎమ్మెల్సీల నామినేషన్‌పై నేడో, రేపో గెజిట్ నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి. సోమవారం కోదండరామ్, అజారుద్దీన్ ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేసే అవకాశం ఉంది.

## ఆర్టీసీ విలీన ప్రక్రియ పూర్తి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

వల్లనో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెకు దిగారన్న పొన్న ప్రభాకర్? అంత పెద్ద వ్యవస్థపై నిర్ణయాన్ని కొన్ని గంటల్లో తీసుకునేది కాదని అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై నిర్ణయం తీసుకున్నామని, విలీనంపై విధివిధానాల కోసం ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామని, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులతో చర్చించి విలీన ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**సిబ్బందిని వేధిస్తే ఊరుకోం**

ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతి విషయంలో కొన్ని పార్టీలు శవరాజకీయం చేశాయని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వం చర్చలకు తావులేకుండా నిరంకుశంగా వెళ్లారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం మాత్రం చర్చలు జరిపి సానుకూలంగా స్పందించిందని కొనియాడారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి వెళ్లిపోయిందని, కార్మికులు అడిగినంత ఇవ్వాలని తమకు ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితి వల్ల ఇవ్వలేని పరిస్థితి అని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మరోసారి స్పష్టం చేశారు. ఆర్టీసీ సిబ్బందిని పైఅధికారులు వేధిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**తెలంగాణ ఆర్టీసీ నంబర్ వన్‌గా ఉండాలి**

రవాణా శాఖ మంత్రిగా ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి అనేక ప్రయత్నాలు చేస్తున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీలో ప్రయాణించే పేద ప్రజలకు సౌకర్యంగా ఉండాలని, ఆర్టీసీ కార్మికులు కూడా పేదవారని, వారి సమస్యలు కూడా పరిష్కారం కావాలని తెలిపారు. ఈ రెండు కలయిక ద్వారా సంస్థ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు.

# టొమోట ప్రాసెసింగ్, పరిశ్రమ సందర్శన

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25

పులివెందుల ఆహార సాంకేతిక కళాశాల వారి ఆధ్వర్యంలో "టొమోట ప్రాసెసింగ్, విలువ జోడింపుపై నైపుణ్య అభివృద్ధి" అనే ఐ.సి.ఏఆర్ షెడ్యూల్డ్ ఉప ప్రణాళిక ప్రాజెక్ట్ లో భాగంగా నాల్గవ గ్రూపుతో పరిశ్రమ సందర్శన కార్యక్రమం శనివారం ఏప్రిల్ 25న జరిగింది. ఈ నాల్గవ గ్రూపుతో పరిశ్రమ సందర్శన కార్యక్రమంలో భాగంగా పులివెందుల మరియు లింగాల మండల పరిసర ప్రాంతాలకు చెందిన ఔత్సాహిక ఎస్సీ కులాల మహిళలు, యువత, రైతులుని ప్రొద్దుటూరు లో ఉన్న రమాదేవి ఫుడ్స్ పరిశ్రమకు తీసుకొని వెళ్ళి టమోటా ప్రాసెసింగ్ చేసి టమోటా ఊరగాయ తయారు విధానాన్ని కంపెనీ సీ.ఈవో శిరీష స్వయంగా నేర్పించారు. ఈ టమాటో ఊరగాయ తయారు చేయు పద్ధతిలో వివిధ దశలు అయినటువంటి టమాటోలను ముక్కలుగా కోయడం, సోలార్ టన్నెల్ డ్రయర్ లో టమాటో ముక్కలును ఎండ బెట్టె విధానం, ఊరగాయకు కావలసిన వివిధ పదార్థాలు కలపడం, టమాటో క్యూరింగ్, నిల్వ చేసే పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. అలాగే మరికొన్ని ఇతర ఆహార పదార్థాలు తయారు చేయు విధానము, ప్యాకేజింగ్ మరియు ఆన్లైన్ మార్కెటింగ్ గురించి అవగాహన కల్పించటం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఇంచార్జ్ ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ టమాటో, మామిడి, నిమ్మకాయ వంటి పండ్లతో పచ్చళ్ళు తయారుచేసి ముఖ్యంగా మహిళలు ఉపాధి పొందవచ్చని తెలిపారు, ఇటువంటి పచ్చళ్ళు తయారు చేయటం, ఆహార పదార్థాలు ప్రాసెస్ చేసి అమ్మడం తద్వారా నిరుద్యోగులకు, యువతకు పని దొరుకుతుందని, మంచి ప్యాకేజింగ్ మరియు మార్కెటింగ్ ద్వారా లాభాలు కూడా పొందవచ్చని పేర్కొన్నారు. ఈ పరిశ్రమ సందర్శన కార్యక్రమం ద్వారా టమోటా ఊరగాయ తయారు చేయు విధానం మరియు ఇతర ఆహార పదార్థాల ప్రాసెసింగ్ గురించి తెలిసిందని విచ్చేసిన ఔత్సాహిక ఎస్సీ కులాల వారు పేర్కొన్నారు. ఈ నాల్గవ గ్రూపుతో పరిశ్రమ సందర్శన కార్యక్రమానికి కళాశాల ప్రాజెక్ట్ ఇన్ఛార్జ్ ఇంజినీర్ నజ్మా, అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్, పులివెందుల మరియు లింగాల మండల పరిసర ప్రాంతాలకు చెందిన ఔత్సాహిక ఎస్సీ కులాల వారు, కళాశాల విద్యార్థులు గిరీష్, సిసింద్ర, వీరబ్రహ్మం పాల్గొన్నారు.



# బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లెపు వరప్రసాదు అభినందన వెల్లువ

**- వేముల మండల వైసిపి నాయకులు**

వేముల కదిలించే వార్తఏప్రిల్ 25: పులివెందులలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో శని వారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాదును వేముల మండల వైసిపి నాయకులు వైఎస్సార్సీపీ వేముల మండల ఉపాధ్యక్షుడు నారుబోయిన గంగాధర యాదవ్ వి కొత్తపల్లి మాజీసర్పంచ్ కొప్పుల గంగరాజు మండల కార్యదర్శి కొవ్వూరు గంగాధర లుకలిసి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని బీసీలకు చేదోడు వాదోడుగా ఉంటూ బీసీల హక్కులను పరిరక్షించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోపులివెందులమాజీ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, ఎంపీటీసీ వేణు యాదవ్, రాచకుంట శ్రీనివాసులు, దేరంగుల శేఖర్. వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మా రెడ్డి కుటుంబం పై మాట్లాడే అర్హత ఎవరికీ లేదు

**- మారెడ్డి కుటుంబంలో బీటెక్ రవి, శ్రీరామచంద్రుడు**

**- సొంత చెల్లి పై విమర్శలు చేస్తే పట్టించుకున్న వారు లేరు**

**- ఆ రామునికి ఒక్కడే లక్ష్మణుడు ఈ రాముడికి మాట జవదాటని ఇద్దరు లక్ష్మణులు**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25 వైసీపీ నేతల తీరుపై అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి మరియు అమర్నాథ్ కౌంటర్పులివెందుల సూర్య వాస్తవం ఏప్రిల్ 25మా రెడ్డి కుటుంబంపై విమర్శలు చేసే అర్హత ఎవరికీ లేదని మా రెడ్డి కుటుంబంలో బీటెక్ రవి శ్రీరామచంద్రుడని, సొంత చెల్లిపై విమర్శలు చేస్తుంటే పట్టించుకున్న పాపాన పోలేదని, ఆనాటి శ్రీరామచంద్రునికి లక్ష్మణుడు ఒకరే కాగా నేడు ఇద్దరు లక్ష్మణులతో ప్రజా సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత బీటెక్ రవికే దక్కుతుందని తెదేపా నేతలు కడప జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్, శ్రీనాథ్ రెడ్డి మరియు శ్రీనివాస్ రెడ్డి తదితరులు వైకాపా నేతల వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఇటీవల కాలంలో బీటెక్ రవి లక్ష్యంగా లింగాల మండల నాయకులు చేసినటువంటి వ్యాఖ్యలపై వారు మండిపడుతూ లింగాల మండల నాయకులు మిడిమిడి జ్ఞానంతో రాజకీయం మీద పూర్తి అవగాహన లేక మాట్లాడుతున్నారని బీటెక్ రవి గూడూరు దగ్గర 15 లక్షల రూపాయలు సొంత నిధులు ఇవ్వటానికి కూడా తల ప్రాణం తోకకు వచ్చిందన్న వ్యాఖ్యలపై వైకాపా నేతల మాదిరి దౌర్జన్యాలు, అక్రమ సంపాదన మా దగ్గర లేదని, అన్నదమ్ముల మధ్య రావాల్సిన వాటాలు ఇవ్వకుండా కాజేసినట్టుగా వ్యాఖ్యలు చేస్తున్నారని బీటెక్ రవి, మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబంలో శ్రీరామచంద్రుడని, ఆనాడు రామునికి లక్ష్మణుడు ఒక్కడే కాగా ఇక్కడ ఇద్దరు ఉన్నారని, మారెడ్డి కుటుంబ వృక్షాన్నంతా ఒక వేదికపై తీసుకుని రాగలమని, వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతులకు, జయంతులకు, రాజారెడ్డి వర్ధంతులకు మీ కుటుంబం సంబంధించిన వాళ్ళంతా ఒకే చోట ఏ రోజు కనపడలేదని, వైఎస్ షర్మిలకి మీకు కుటుంబ వ్యవహారాలు కావచ్చు, ఆస్తి తగాదాలు కావచ్చు, చిన్న కమ్యూనికేషన్ గ్యాప్ ఉండొచ్చు. దానికి మీరు కూర్చోపెట్టుకొని మాట్లాడి సర్ది చెప్పుకొని కుటుంబాన్ని వీధికి పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత పెద్దరికం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉన్నదని అలా కాకుండా సొంత వారితో విమర్శలు చేయడం పద్ధతి కాదని, మీ కుటుంబంలో వ్యవహారాలు చక్కదిద్దుకోవాలి తప్ప మీ చిల్లర రాజకీయాల కోసం సొంత చెల్లెల్ని ఇలా అవమానించడం దేనికి నిదర్శనం తెలియజేయాలి అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ మాట్లాడుతూ లింగాల మండలానికి కృష్ణా జలాలను అందించిన ఘనత ముమ్మాటికి టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందని వాటికి కృషి చేసింది కూడా సతీష్ రెడ్డి అని వాటన్నిటినీ మరిచిపోయి నేడు అసందర్భ వ్యాఖ్యలు మాట్లాడుతున్న సతీష్ రెడ్డి గతం గుర్తించుకోవాలని అదేవిధంగా అంబకపల్లి బాబు రెడ్డి అయితే నేమి అనేక అసాంఘిక కార్యక్రమాలు మరియు అక్రమ మార్గాలలో ఆదాయాన్ని ఆర్జించి ఇతరులకు నీతులు చెబుతున్నారని ఇలాంటి పద్ధతులు మానుకోవాలని లేనిపక్షంలో తెదేపాశ్రేణుల ఎదురుదాడిని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం శాశ్వతం కాదు..

**- నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు**

**- ఆక్కుల గారి విజయ్ వ్యాఖ్యలపై వైసీపీ నాయకులు మండిపాటు**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25

అక్కులగారి విజయ్,నువ్వు చెప్పినట్లు మీకు సిగ్గు ,మానం ,శరం ,లజ్జ అనేది ఉంటే , మాట మీద నిలబడే రకం అయితే కుటుంబ సమస్య లో వ్రేలు పెట్టి పదే పదే షర్మిలమ్మ గురించి ప్రస్తావన తెచ్చే బీటెక్ రవికి ఏదో కోస్తా, తీస్తా అని ప్రగల్భాలు పలుకగలవా అని వైసిపి నాయకులు ధ్వజమెత్తారు శనివారం పులివెందల జగన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూమీ నాయకుడు శ్రీ రామచంద్రుడో లేక సొంత అన్నదమ్ములైన పాండవులను మోసం చేసిన దుర్యోధనుడో మరికొంత కాలానికి మీకే తెలుస్తుంది,మాట తప్పని, మడమ తిప్పని, నీతివంతమైన పరిపాలన అలనాటి శ్రీ రామ చంద్రుడి లక్షణాలైతే, అధికారం కోసం అబద్ధాలు చెప్తూ ప్రజలని మభ్యపెడుతూ, అక్రమ సంపాదన కోసం జూదం,బెట్టింగ్,ఇసుక మాఫియా లాంటి అడ్డదారులు తొక్కుతూ, వాటిని కాపలా కాసే వారికి గన్ మెన్ లను ఇచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే దుశ్శాసుడిని శ్రీరామచంద్రుడిగా పోల్చడం హాస్యాస్పదం ,మీ పార్టీ ని స్థాపించిన ఎన్టీరామారావు సొంత రక్తం పంచుకు పుట్టిన జూనియర్ ఎన్టీఆర్ ను మీ పార్టీ ఎమ్మెల్యే అమ్మ నా బూతులు తిట్టినప్పుడు నీ రోమాలు నిక్కబొడుచుకోలేద,ప్రెస్ మీట్ లో హుందాగా మాట్లాడాలనే ఇంగిత జ్ఞానం కూడా లేని సంస్కార హీనులతో, వైయస్ కుటుంబం కాలి గోటి మట్టికి కూడా సరితూగని వారి కి ఇంతకంటే ఏమి సమాధానం చెప్పగలం,అధికారం అనేది శాశ్వతం కాదు అని కర్మ సిద్ధాంతం అనేది ఒక్కటి ఉంటుంది అని ఈ రోజు మాట్లాదిన ప్రతి పదానికి సమాధానం చెప్పే రోజు వస్తుంది అని , ఈ విషయాలన్నీ గుర్తు పెట్టుకొని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడటం నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు రమేష్, సుదర్శన్,ఈశ్వరయ్య,కార్తీక్, విజయ్, ఖలంధర్ తదితరులు పాల్గొన్నారు...

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తులకు తీవ్ర గాయాలు

**- అధిక వేగా నిర్లక్ష్యం ప్రమాదానికి కారణం**

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25:-

పులివెందుల పట్టణంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాద సంఘటన చోటు చేసుకోవడం జరిగింది.. వివరాలకు వెళితే మైనర్ బాలులు ఆకతాయితనంతో అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని నిర్లక్ష్యంగా నడుపుకుంటూ రావడం తో హెచ్డిఎఫ్సి బ్యాంకు సమీపంలో అటువైపుగా వస్తున్న వాటర్ క్యాన్ల ఆటోను ఢీ కొనడంతో ప్రమాద వశతు ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారులకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు స్థానికుల పోలీస్ సమాచారం ఇవ్వగా వెంటనే సంఘటన స్థలానికి వచ్చి వివరాలు అడగగా ద్విచక్ర వాహనదారులు పులివెందుల పట్టణంలోని భాకరాపురం వీధి వాసులగా గుర్తించారు . వెంటనే స్థానికులు స్పందించి పోలీసులు వారిని వైద్య చికిత్సల నిమిత్తం ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 25

సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా రహిత సమాజమే మన లక్ష్యం

**- సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**




వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని, తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేంపల్లి పట్టణంలో భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. శనివారం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి, నినాదాలతో ప్రజల్లో చైతన్యం నింపారు. ?ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ, ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చిన "ఇప్పుడు మనం సాధించగలం -- ఇప్పుడు మనం తప్పక సాధించాలి" అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేరవేయడమే తమ లక్ష్యమని తెలిపారు. మలేరియా అనేది కేవలం అనారోగ్యం మాత్రమే కాదని, సామాజిక బాధ్యతతో, అప్రమత్తతతో పూర్తిగా నిర్మూలించగలిగే వ్యాధి అని ఆయన పేర్కొన్నారు. ?ఇంటి పరిసరాల్లో, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు మరియు కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. నిల్వ ఉన్న నీరు దోమల పెరుగుదలకు కేంద్రంగా మారుతుంది. దోమల నియంత్రణకు నీటి ట్యాంకులు, డబ్బాలపై గట్టి మూతలు ఉంచాలి. డ్రైనేజీ కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రవహించేలా జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి పూట తప్పనిసరిగా దోమతెరలు వాడటం మంచిదని అన్నారు. మలేరియా నిర్ధారణ రక్త పరీక్షలు మరియు చికిత్స అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిగా ఉచితంగా లభించును అని సిద్దయ్య అన్నారు ఈ కార్యక్రమములో సామజిక ఆరోగ్య అధికారి వెంకట రత్నం, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ రెడ్డి కుమారి, సి.హెచ్.ఓ.లు బసవయ్య, ప్రియదర్శిని, శంకరమ్మ, ఫియాజ్, షకీర్ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మహిళా పక్షపాతి.

**- ముఖ్యమంత్రి గారూ ! చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్ల కోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేయండి.**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 25 టిడిపి, బిజెపి, జనసేన పార్టీలకు మహిళా రిజర్వేషన్ల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే మహిళ రిజర్వేషన్ల బిల్లు కోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి సవాల్ చేశారు. శనివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్లపై చర్చించడానికి ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమన్నారు. మహిళా బిల్లుకు ఆమోదం లభించాల్సింది పార్లమెంటులో. అసెంబ్లీలో కాదు. చిత్తశుద్ధి ఉంటే ప్రధానితో మాట్లాడి డి లిమిటేషన్ బిల్లుతో లింకు పెట్టకుండా ఒక్క మహిళా రిజర్వేషన్ బిల్లు కోసమే వెంటనే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేయాలని,కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తులసి రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మహిళా పక్షపాతి. అని బీసెంట్, సరోజినీ నాయుడు,ఇందిరా గాంధీ, సోనియా గాంధీ ఏఐసిసి అధ్యక్షులుగా సేవ చేశారు. శ్రీమతి ప్రతిభాపాటిల్ రాష్ట్రపతిగా, ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా,మీరా కుమార్ లోక్సభ స్పీకర్గా సేవ చేసేటందుకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించింది. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంతో మంది మహిళలు గవర్నర్లు, కేంద్ర మంత్రులు,రాష్ట్ర మంత్రులు అయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరఫున సుచేత కృపాలాని, నందినీ సత్పతి శశికలాకకోత్కర్, అన్వరా తైమూర్,రాజేందర్ కౌర్,షీలా దీక్షిత్ లాంటి మహిళలు ముఖ్యమంత్రులు అయ్యారు. 33 సంవత్సరాల కిందటే 1993 వ సంవత్సరంలోనే స్థానిక ప్రభుత్వాలైన గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో మహిళలకు కాంగ్రెస్ పార్టీ 33 శాతం రిజర్వేషన్లు కల్పించింది అన్నారు. దీనివలన లక్షలాది మంది మహిళలు గ్రామపంచాయతీ వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, మండల పరిషత్ అధ్యక్షులుగా, జెడ్పిటిసిలుగా, జిల్లా పరిషత్ చైర్మన్లుగా, మున్సిపల్ కౌన్సిలర్లుగా, మున్సిపల్ చైర్మన్లుగా, కార్పొరేటర్లుగా, మేయర్లుగా పదవులు అలంకరించారు అన్నారు. మహిళల ఆర్థిక సామాజిక, సాధికారిత కోసం 1982 – 83 లోనే కాంగ్రెస్ పార్టీ డ్వాక్రా పథకాన్ని ప్రారంభించింది.డాక్రా మహిళల కోసం పావలావడ్డీ,సున్నా వడ్డీ పథకాలను ప్రారంభించింది. అమ్మల కోసం అమ్మ ఒడి పథకాన్ని,బాలికల బంగారు భవిష్యత్తు కోసం బంగారు తల్లి పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టింది. 2023లోనే పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇచ్చిన విషయాన్ని తులసి రెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్,మహిళలు పర్యాయపదాలు.కాంగ్రెస్ మహిళా వ్యతిరేకి అంటూ అవాకులు చెవాకులు మాట్లాడడం ముఖ్యమంత్రి మానుకోవాలని తులసి రెడ్డి సూచించారు.చిత్తశుద్ధి ఉంటే ప్రధానితో మాట్లాడి వెంటనే పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని తులసి రెడ్డి సవాల్ చేశారు.

# గుండెపోటు తో ఉపాధ్యాయుడు అకాల మరణం



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25

పులివెందుల మండలం అచ్చువెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కొవ్వూరు బాలయ్య కడపలో గుండెపోటు వచ్చి అకాలమరణం చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలకు వెళితేకొవ్వూరు బాలయ్య కి అకస్మాత్తుగా చాతీ లో నొప్పి రావడం తో ప్రైవేట్ హాస్పిటల్ (హోలీస్టిక్ )కి తీసుకొని పోయారు హాస్పిటల్ కి వెళ్ళాక డాక్టర్ హార్ట్ స్ట్రోక్ వచ్చి చనిపోయినట్లు ధ్రువీకరించారు బాలయ్య కడపలోని అంగడివీధిలో నివాసం ఉంటున్నాడు. 2025 మెగా డీఎస్సీలో లో బౌతిక శాస్త్ర ఉపాధ్యా యుడుగా సెలెక్ట్ అయ్యాడు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు బాలయ్య అకాలమరణంతో వారి కుటుంబం తీవ్ర మనస్థాపం తో దిగ్భ్రాంతి చెందడం జరిగింది. బాలయ్య మృతి కి అచ్చువెల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం, మరియు మండల విద్యాశాఖధికారులు సంతాపం తెలియచేసారు. బాలయ్య మృతికి ఎస్ టి యు కడప జిల్లా శాఖ విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ఇది తీరని లోటుగా భావిస్తూ వారి కుటుంబానికి ఎస్ టి యు అండగా ఉంటుందని తెలియజేస్తూ వినమ్ర నివాళులు అర్పించారు

# రామట్లపల్లిలో వైభవంగా రూపుదిద్దుకుంటున్న శ్రీకృష్ణ ఆలయం

**- 2018లో శంకుస్థాపన - ?1.80 కోట్ల వ్యయంతో 80% పనులు పూర్తి**

**- యువకుడు మేకల రామ్మోహన్ త్యాగం, భక్తుల ప్రశంసలు**



**లింగాల, కదిలించే వార్త ఏప్రిల్ 25:** వైఎస్ఆర్ కడప జిల్లా, పులివెందుల నియోజకవర్గం, లింగాల మండలం రామట్లపల్లి గ్రామంలో శ్రీకృష్ణ భగవానుడి ఆలయం వైభవంగా నిర్మాణమవుతోంది. 2018 నవంబర్ 18న శంకుస్థాపన జరిగిన ఈ ఆలయ నిర్మాణం ఎన్నో ఒడిదుడుకులు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ భక్తి శ్రద్ధలతో శరవేగంగా కొనసాగుతోంది. అంచనా వ్యయం ?1.80 కోట్లు కాగా, ప్రస్తుతం 80% నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అతి చిన్న వయసులోనే ఆధ్యాత్మిక చింతనతో ఆలయ నిర్మాణానికి పూనుకున్న యువకుడు మేకల రామ్మోహన్ కృషి సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్నాడు. సొంత ఆస్తులు సైతం అమ్మి, ప్రజల సహకారం, దాతల విరాళాలతో శ్రీకృష్ణ దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. నిధుల కొరత, నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదల వంటి ఎన్నో సమస్యలు ఎదురైనా పనులు ఆపలేదని ఆలయ నిర్వాహకులు మేకల రామ్మోహన్ తెలిపారు. "అంతా ఆ కృష్ణుడి దయ. భక్తుల సహకారంతోనే ఇది సాధ్యమైంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ దేవాలయం రామట్లపల్లి గ్రామానికే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవనుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఆలయం పూర్తయితే ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక వైభవం తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం పూర్తయిన అనంతరం ప్రతిష్ఠా



మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో జన్మాష్టమి, ఉట్ల పండుగ, ఏకాదశి వేడుకలను ఘనంగా జరుపుతామని వెల్లడించారు. మిగిలిన 20% నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆలయ నిర్వాహకులు మేకల రామ్మోహన్ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా దాతలు విరాళాలు అందించాలనుకుంటే "9704321311" ఈ నెంబర్ కి కాల్ చేసి సంప్రదించగలరని, రామ్మోహన్ తెలిపారు.

# దస్తగిరి హత్య వెనుక వైకాపా మాజీ ప్రతినిధుల హస్తం

**- భూకబ్జాలు,రూ.200 కోట్ల నకిలీ డాక్యుమెంట్ల వివాదమే హత్యకు కారణం**

**- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సంచలన ఆరోపణలు**



**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25**వైఎస్ఆర్సిపి ముఖ్య కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనుక ఆ పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధుల కుట్ర ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు. శనివారం పులివెందులలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ హత్యకు సంబంధించి పలు సంచలన విషయాలను బయటపెట్టారు. దస్తగిరి హత్యకు గంజాయి ముఠాలకు ఎటువంటి సంబంధం లేదని, వందల కోట్ల విలువైన భూ లావాదేవీల్లో వచ్చిన విభేదాలే అసలు కారణమని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. కడప కార్పొరేషన్ పరిధిలోని సర్వే నంబర్ 492లో ఉన్న కాలువ పురంబోకు భూములతో పాటు,దళితులకు చెందిన డీకేటి పట్టా భూములను వైకాపా నేతలు దస్తగిరితో కలిసి ఆక్రమించారని ఆయన పేర్కొన్నారు. ఆ భూముల్లో లేఅవుట్లు వేసి ప్లాట్లు అమ్మే క్రమంలోనే ఈ విభేదాలు తలెత్తాయని వివరించారు. దళిత రైతు పుల్లయ్యకు చెందిన భూమిని దస్తగిరి తండ్రి పేరు కూడా పుల్లయ్య కావడంతో అవకాశాన్ని ఉపయోగించి రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసి అక్రమంగా దక్కించుకున్నారని ఆరోపించారు. దస్తగిరి నివాసంతో పాటు వైకాపాకు చెందిన ఒక మాజీ ప్రతినిధి ఇంట్లో పోలీసులు జరిపిన సోదాల్లో వందల కోట్ల విలువైన నకిలీ డాక్యుమెంట్లు, ప్రభుత్వ అధికారుల పేర్లతో ఉన్న నకిలీ స్టాంపులు దొరికినట్లు రాంగోపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ పత్రాల ప్రకారం కమలాపురం మాజీ ప్రజా ప్రతినిధి కుటుంబ



సభ్యుల పేరుతో సుమారు రూ. 200 కోట్ల విలువైన భూ లావాదేవీలు జరిగినట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. పార్టీలో కీలక నేతగా ఉన్న దస్తగిరి హత్యపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇప్పటివరకుస్పందించక పోవడం,కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించకపోవడంపై ఎమ్మెల్సీ విమర్శలు గుప్పించారు. చిన్న చిన్న విషయాలకే హడావుడి చేసే జగన్ తన సొంత జిల్లాలో ముఖ్య కార్యకర్త హత్యకు గురైతే ఎందుకు మౌనంగా ఉన్నారు? అని ఆయన ప్రశ్నించారు. సాక్షి పత్రిక ద్వారా ఈ హత్యను గంజాయి గొడవగా చిత్రీకరించి తప్పుడు కథనాలు వడ్డించారని మండిపడ్డారు. ?ఈ కేసులో సూత్రధారులు,పాత్రధారులు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. గత ఐదేళ్ల కాలంలో జిల్లాలో జరిగిన భూముల ఎన్ఓసి మంజూరుపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఈ విషయమై వచ్చే వారం జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసి విన్నవించనున్నట్లు రాంగోపాల్ రెడ్డి వెల్లడించారు.

# నిబద్ధతతో పార్టీకి సేవ చేసే వ్యక్తి వరప్రసాద్

**- డాక్టర్ వరప్రసాద్ కి అభినందనల వెల్లువ**

**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన పులివెందుల మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ క అభినందనల వెల్లువ కొనసాగాయి. వివరాల్లోకి వెళ్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా డాక్టర్ వరప్రసాద్ నియమించడం పట్ల స్థానిక వైకాపా నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ పట్ల నిబద్ధతతో వివిధ విభాగాలలో తన పాత్రను నిర్వహణను పార్టీ గుర్తించిందని పలువురు పేర్కొంటూ వరప్రసాద్ ని దుశ్శాలువాతో సత్కరించి రానున్న కాలంలో మరిన్ని పదవులు వరించాలని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ , వైకాపా నేతలు పద్మనాభ రెడ్డి, కొంగనపల్లి రవి, కోటం శెట్టి



హరి, దాసరి చంద్రమౌళి మరియు ఇతర వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నామ్2.0 అమలుపై సమీక్ష

**- రీజినల్ మార్కెటింగ్ ఉపసంచాలకులు లావణ్య , చైర్మన్**



**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25**

మార్కెట్-యార్డులకు అందుబాటులోకి కొత్త ఫీచర్లు మరియు మెరుగైన ప్రచారంతో విస్తరణ సామర్థ్యాన్ని మరియు వ్యాపారయోగ్యతను మెరుగుపరచడానికి, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ విభాగాలు/బోర్డుల పూర్తి మద్దతుతో ఇది వరకు ఉన్నటు వంటి ఈ నామ్ 1.0 నుండి ఈ నామ్ 2.0 కు అభివృద్ధి చేయబడింది. ఇందులో భాగంగా పులివెందుల వ్యవసాయ మార్కెట్




కమిటీ కార్యాలయములో వ్యాపారస్థులతో జరిగినటువంటి మీటింగులో రీజినల్ మార్కెటింగ్ ఉపసంచాలకులు లావణ్య మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో చర్చించి ఈ నామ్ 2.0ను 27.04.2026 నుండి అమలులోకి తీసుకురావాలని నిర్ణయించడం జరిగినది . ఈ మీటింగులో పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , కడప సహాయ మార్కెటింగ్ సంచాలకులు ఆజాద్ వలి , కార్యదర్శి శ్రీధర్ రెడ్డి , సిబ్బంది అరుణ్ కుమార్, లావణ్య మరియు వ్యాపారస్తులు హాజరై సూచనలు, సలహాలు తీసుకోవడమైనది. ఇందులో భాగంగా రైతులు, వ్యాపారస్తులు, సిబ్బంది సహకారముతో ఈ నామ్ 2.0 లో వ్యాపార లావాదేవీలు జరుపుబడునని ఆదేశించడమైనది.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.

**- ఎస్సై తాహిర్ హుస్సేన్**

**వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 25** వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు ఎస్.ఐ. తాహీర్ హుస్సేన్ హెచ్చరించారు. శనివారం స్థానిక పట్టణంలోనీ నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ నియమాలపై వాహనదారులకు, అవగాహన కల్పించారు. అనంతరం ఎస్.ఐ. తాహిర్ హుస్సేన్ మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం నేరం అందుకుగాను వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలి లేదంటే వాహనాదారులకు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి. లైసెన్స్ లేనిచో వాహనము సీజ్ చేస్తామని అలాగే నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. తాహిర్ హుస్సేన్ హెచ్చరించారు.



# మలేరియాను సమూలంగా నిర్మూలిద్దాం.

**- పి హెచ్ సి వైద్యాధికారి శాంతి సోహాన్**



వేంపల్లి ఏప్రిల్ 25 సూర్య న్యూస్

ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని, తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. శనివారం పి హెచ్ సి వైదిక అధికారి శాంతి సుహాన్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి, నినాదాలతో ప్రజల్లో చైతన్యం నింపారు. ?ఈ సందర్భంగా సిహెచ్ సి వైద్యాధికారి మాట్లాడుతూ, ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చిన ఇప్పుడు మనం సాధించగలం -- ఇప్పుడు మనం తప్పక సాధించాలి అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేరవేయడమే తమ లక్ష్యమని తెలిపారు. మలేరియా అనేది కేవలం అనారోగ్యం మాత్రమే కాదని, సామాజిక బాధ్యతతో, అప్రమత్తతతో పూర్తిగా నిర్మూలించగలిగే వ్యాధి అని ఆమె పేర్కొన్నారు. నిల్వ ఉన్న నీరు దోమల పెరుగుదలకు కేంద్రంగా మారుతుంది. దోమల నియంత్రణకు నీటి ట్యాంకులు, డబ్బాలపై గట్టి మూతలు ఉంచాలి. రాత్రి పూట తప్పనిసరిగా దోమతెరలు వాడటం మంచిదని అన్నారు. మలేరియా నిర్ధారణ రక్త పరీక్షలు మరియు చికిత్స అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిగా ఉచితంగా లభించును అని వైద్య అధికారి అన్నారు. ఈ కార్యక్రమములో సూపర్వైజర్ అరుణ, అంకయ్య మరియు ఎం ఎల్ హెచ్ పి ఎస్, ఏ ఎన్ఎం లు , ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు,ల్యాబ్ టెక్నీషియన్ను పాల్గొన్నారు.

# ఒక్కసెంటు భూమినైనా ఆక్రమించే ఉంటే..

**- దేనికైనా సిద్ధం**

**- వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథరెడ్డి**



కడప ఏప్రిల్ 25 కదిలించే వార్త

తాను ఎక్కడైనా ఒక్క సెంటు డీకేటీ భూమి ఆక్రమణ చేసుంటే దేనికైనా సిద్ధమేనని వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మీదే కదా ఉన్నది నేను ఎక్కడ అన్యాయంగా ప్రభుత్వ భూమినైనా, ఎవరిదైనా ప్రైవేట్ వ్యక్తుల భూమి అయినా ఆక్రమించింటే నిరూపించాలని సీఎం చంద్రబాబునాయుడుకు సవాల్ విసిరారు. పెద్ద దస్తగిరి మా వాడేనని, నాకు మంచి అనుచరుడు, వ్యాపారస్తుడని అన్నారు. వైసీపీ అంటే ప్రేమతో పార్టీ కోసం కృషి చేసేవాడని, అతని హత్యకు మేము కుట్రపన్నుతామా నీచమైన వ్యాఖ్యలు మీకు సరికాదన్నారు. మావాడు చనిపోయి మేము బాధపడుతుంటే. తమ ప్రమేయం ఉన్నట్లు నిరూపించాలని, అధికారంలో మీరే ఉన్నారు కదా నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యం.వి.రామచంద్రారెడ్డి, పులిసునీల్, లక్ష్మీనారాయణ రెడ్డి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు- ఏపీ ధర్నా విజయవంతం చేసినందుకు ధన్యవాదములు.




కడప ఏప్రిల్ 25 కదిలించే వార్త

విజయవాడ నందు ధర్నా చౌక్ లో జరిగిన పి ఆర్ టి యు ధర్నా కార్యక్రమం లో దాదాపు ఐదు వేల మంది ఉపాధ్యాయుల తో ధర్నా కార్యక్రమం శనివారం పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ డాక్టర్ గాదె శ్రీనివాసులు నాయుడు పాల్గొని ప్రసంగించారు. పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.ఎం. గిరి ప్రసాద్ పాల్గొని సంఘ నిర్మాణం పట్ల సంఘ అవశ్యకత పట్ల సవివరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు పాల్గొని పి ఆర్ టి యు రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్ తన ప్రసంగం లో 2003 ఉపాధ్యాయుల కు కచ్చితంగా ప్రభుత్వం తో చర్చించి ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో అతి త్వరలో వారి కి జిఓ ఇప్పించే బాధ్యత పి ఆర్ టి యు - ఏపీ రాష్ట్ర శాఖ తీసుకుంటుందని 2004 తరువాత రాష్ట్ర ము లో నియామకాలు పొందిన దాదాపు 4 లక్షల పైగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యయు లు అందరికి ఓపీఎస్ సాధించేవరకు పి ఆర్ టి యు- ఏపీ ఎమ్మెల్సీ రాష్ట్ర శాఖ పనిచేస్తుందని తెలియజేసారు. సీపీఎస్ అంతం పి ఆర్ టి యు పంతం అని ధర్నా చౌక్ దద్దరిల్లే లా గుజ్జల తిరుపాల్ నినదించారు .దాదాపు 5 బస్సు లలో వై ఎస్ ఆర్ కడప జిల్లా నుంచి రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, అధ్యక్ష ప్రధాన కార్యదర్సులు బండి విశ్వనాథ్ రెడ్డి , మోపూరి వెంకట శివారెడ్డి ల ఆధ్వర్యంలో 200 మంది నాయకులు కార్యకర్త లు పాల్గొని విజయవంతం చేసినందుకు రాష్ట్రము లోని 28జిల్లా ల నుండి పాల్గొన్న ప్రతి పి ఆర్ టి యు కుటుంబ సభ్యునికి, కార్యకర్త కు, మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులకు, శ్రేయోభిలాషులకు, పత్రిక సంపాదకులకు,విలేకరుల కు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికీ ప్రత్యేక ఉద్యమాభి వందనాలు తెలియజేసారు.

# విచారణకు హాజరైన సజ్జల భార్గవ్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25

వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా విభాగం రాష్ట్ర కన్వీనర్ సజ్జల భార్గవ్ రెడ్డి నేడు కడప జిల్లా పులివెందుల డీఎస్పీ కార్యాలయంలో పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. గతంలో సోషల్ మీడియా వేదికగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మరియు వారి కుటుంబ సభ్యులపై అభ్యంతరకరమైన, అసభ్యకరమైన పోస్టులు పెట్టారనే ఆరోపణలపై భార్గవ్ రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. ప్రధానంగా రెండు సోషల్ మీడియా కేసులకు సంబంధించి డీఎస్పీ మురళీ నాయక్ ఆధ్వర్యంలోని బృందం భార్గవ్ రెడ్డిని విచారిస్తోంది. ఈ విచారణలో సైబర్ క్రైమ్ నిపుణులు కూడా పాల్గొని, సాంకేతిక ఆధారాల గురించి ప్రశ్నిస్తున్నారు. కనవంబర్ 8, 2024న రవీందర్ రెడ్డి,సజ్జల భార్గవ్ రెడ్డి,అర్జున్ రెడ్డిలపై ఈ కేసులు నమోదైనట్లు సమాచారం. తాడేపల్లిలోని ఐకాన్ బిల్డింగ్ కేంద్రంగా సుమారు 130 మంది కన్వీనర్లతో సోషల్ మీడియాలో ప్రత్యర్థి నాయకులను లక్ష్యంగా చేసుకుని పోస్టులు పెట్టించారని భార్గవ్ రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి షాపు ఓనరు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలి

**- నిషేహిత ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలపై ఉక్కు పాదం...**

**- పులివెందుల పురపాలని కమీషనర్**





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25

ప్రతి షాపు ఓనరు డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకోవాలని, అలాగే నిషేదిత ప్లాస్టిక్ కవర్లను అమ్మకూడదు అనే అంశంపై స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా శనివారం బోలెవార్డులో జరుగుతున్న షాపు ఓనర్లకు నోటీసులను జారీ చేసే కార్యక్రమాన్ని స్వయంగా కమిషనర్ మునికుమార్ పర్యవేక్షించారు. ఇప్పటికే పలుమార్లు నిషేధిత ప్లాస్టిక్ కవర్లను అమ్మవద్దని చెప్పినా అక్కడక్కడ కొన్ని షాపులు విక్రస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని వ్యాపారస్తులు ఇప్పటికైనా మారాలని లేకపోతే చట్టపరంగా ఫైన్లు విధిస్తామని అవసరమైతే లైసెన్సును రద్దు చేయడానికి కూడా ఏమాత్రం వెనకాడమని ఆయన షాపు ఓనర్లకు హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ దుకాణ యజమాలతో మాట్లాడుతూషాపు ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను చెత్త బండికి మాత్రమే అందజేయాలని ఆయన సూచించారు. రాత్రిపూట ఎవరు లేని సమయంలో కొందరు అక్కడక్కడ చెత్తను రోడ్డుమీద పడవేస్తున్నారని అలా జరగకుండా చూసుకోవాలని 8 అంశాలతో కూడిన నోటీసును స్వయంగా ఆయనే షాప్ ఓనర్స్ కీ అందజేశారు. అనంతరం పులివెందులను స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో తమ సహాయ సహాకారములు అందించాలని షాపు ఓనర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జగన్ మోహన్ రెడ్డి ని రాజకీయంగా ఎదుర్కోలేక డైవర్షన్ పాలిటిక్స్

**- ఎమ్మెల్సీ దస్తగిరి హత్య ను వైసీపీ కి అంటగట్టే విధంగా మాట్లాడటం సిగ్గుచేటు**

**- రాంగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై వైసీపీ నాయకులు ధ్వజం**

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25

జగన్ మోహన్ రెడ్డి ని రాజకీయంగా ఎదుర్కోలేక డైవర్షన్ పాలిటిక్స్ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి చేయడం సరికాదు అని వైసిపి నాయకులు రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు వరప్రసాద్ అంబకపల్లి నారాయణస్వామి వైసీపీ నాయకులు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా పులివెందుల జగన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సాక్షాత్తు వాళ్ల కుటుంబ సభ్యులే జాతర లో జరిగిన సంఘటన వలన హత్య గావించబడ్డారు అని ఎఫ్ఐఆర్ లో స్పష్టంగా చెప్పడం జరిగింది.మీ ప్రభుత్వం అధికారం ఉండి విచారణ జరిపి నిజమైన నిందితులను సాక్ష్యాధారాలతో బయటపెట్టే పరిస్థితి నుంచి దొంగే దొంగ అనే విధంగా మాట్లాదూతూ జగన్ పై బురద చల్లే మాటలు మీ నీచరాజకీయాలకునిదర్శనం,రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ని రాజకీయంగా ఎదుర్కోలేక కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించడం తప్ప ఈ ప్రభుత్వానికి ప్రజలపై ఎటువంటి చిత్తశుద్ధి లేదు అని హితువు



పలికారు ఈ కార్యక్రమంలో ఓ తూరు రసూల్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ చంద్రమౌళి, వైసిపి నాయకులు మస్తాన్ నాగరాజు ఇతర వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కేసుల దర్యాప్తు వేగవంతం

**- పులివెందుల డీఎస్పీ బి.మురళి నాయక్**

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25: సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులు మరియు కుల దూషణలకు పాల్పడుతున్న వారిపై నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేసినట్లు పులివెందుల డీఎస్పీ బి.మురళి నాయక్ వెల్లడించారు.శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన దర్యాప్తు పురోగతిని వివరించారు.నవంబర్ 8, 2024న నమోదైన కేసు నంబర్ 409లో సుమారు 77 మందిని నిందితులుగా గుర్తించినట్లు తెలిపారు. ప్రధానంగా వర్రా రవీందర్ రెడ్డి, సజ్జల భార్గవ రెడ్డి మరియు అర్జున్ రెడ్డిలు ఈ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.నిందితులు వివిధ కోర్టులను ఆశ్రయించగా కడప ఫోర్త్ ఏడీజే కోర్టు నిందితులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని పోలీసులు పిలిచినప్పుడు విచారణకు హాజరై సహకరించాలని కోర్టు సూచించినట్లు డీఎస్పీ తెలిపారు.కోర్టు ఆదేశాల మేరకు సజ్జల భార్గవ రెడ్డి తన తరపు న్యాయవాది ఓబుల్ రెడ్డి తో కలిసి విచారణకు హాజరయ్యారని సోషల్ మీడియాలో పోస్టులు చేసేందుకు ఉపయోగించిన ల్యాప్‌టాప్‌లు,సెల్ ఫోన్లు పోలీసులకు అప్పగించాలని ఈ సందర్భంగా వారికి సూచించినట్లు తెలిపారు. ఈ కేసులో మరిన్ని వివరాలను సేకరించేందుకు నిందితులకు 41 నోటీసులు జారీ చేశామని, నేటి మధ్యాహ్నం 2 గంటలకు పులివెందుల సబ్ డివిజన్ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశించామని డీఎస్పీ పేర్కొన్నారు. మరోవైపు బి.కొత్తకోటలో నమోదైన కేసుపై విలేకరులు



ప్రశ్నించగా ఆ వివరాలు ఇంకా అందాల్సి ఉందని,ప్రస్తుతం అన్నమయ్య జిల్లా పరిధిలో ఆ కేసు దర్యాప్తులో ఉందని ఆయన స్పష్టం చేశారు. విచారణలో భాగంగా పారదర్శకత కోసం వీఆర్వోల సమక్షంలో పంచనామా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డికి ఘన సన్మానం


వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 25

తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని ఆ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. శనివారం పార్టీ నాయకులు దేశం వెంకట సుబ్బారెడ్డి, మల్లంగి భాస్కర్ రెడ్డి, చెంద్రాయుడు తదితరులు ఎమ్మెల్సీని కలిసి శాలువ కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం టీడీపీ నాయకులు డి.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పార్టీ పట్ల చూపుతున్న అంకితభావం, నిబద్ధత, ప్రజా సమస్యలపై ఆయన నిరంతరం పోరాటం చేయడం వల్లే ఈ గౌరవప్రదమైన పదవి దక్కిందన్నారు. ఆయనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ పార్టీని జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నాయకత్వంలో పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహం వస్తుందని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. యువతను ఆకర్షిస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన



ముందుండి నడిపిస్తున్నారని తెలిపారు. సిఎం చంద్రబాబుకు సారథ్యంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆదిమూర్తి నగర్ మరియు రహమత్ నగర్ స్వర్ణ వార్డు కార్యాలయాల తనిఖీ




అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :

– అనంతపురం నగరంలోని ఆదిమూర్తి నగర్ మరియు రహమత్ నగర్ స్వర్ణ వార్డు కార్యాలయాలను శనివారం జిల్లా స్వర్ణ గ్రామ ఌ స్వర్ణ వార్డు కార్యాలయాల అధికారి జి.నాసర



రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా వారి కార్యాలయాలలో ఉన్నటువంటి అన్ని రకాల రిజిస్టర్లు, బయోమెట్రిక్ వివరాలు, సిటిజన్ ఈకేవైసీ, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే మిస్సింగ్ డేటా, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ మరియు సెన్సెస్ 2027 కు సంబంధించిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ మొదలగు రికార్డులను జిల్లా స్వర్ణ గ్రామ ఌ స్వర్ణ వార్డు కార్యాలయాల అధికారి పరిశీలించారు. అందులో భాగంగా సిటిజన్ ఈ కేవైసీ లో తక్కువ పురోగతి కనపరిచిన ఆదిమూర్తి నగర్ వార్డు కార్యాలయ మహిళా పోలీస్ కార్యదర్శికి మరియు స్వర్ణ వార్డు కార్యాలయంలో ఉండవలసిన సరైన రిజిస్టర్లు రికార్డ్ చేయనందుకు గాను రహమత్ నగర్ వార్డ్ అడ్మిన్ సెక్రటరీకి మెమోలు జారీ చేశారు.

## జనగణన అవగాహన 2కె రన్ కార్యక్రమం విజయవంతానికి కృషి చేయండి

**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25:**



భారత జనగణన – 2027 కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రేపు నేడు ఆదివారం పులివెందుల పట్టణంలో 2కె రన్ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సి ముని కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. నేటి ఉదయం 7:00 గంటల నుండి 9:00 గంటల వరకు, గాంధీ సర్కిల్ నుండి ప్రారంభమై పూల అంగళ్ల మీదుగా పాత బస్టాండ్ సమీపంలోని వైఎస్ఆర్ సర్కిల్ వరకు ఈ రన్ కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు,జనగణన ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లు,స్వయం సహాయక సంఘాల సభ్యులు,స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పులివెందుల పురపాలక సంఘం కమిషనర్ కోరారు.ఈ అవగాహన కార్యక్రమానికి విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బీసీ వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తా

**- ప్రోత్సహించిన పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు**



**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25**

రాష్ట్ర బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు గాను నా హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేయడం జరుగుతుంది మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు.ఈ బాధ్యతను నాకు అప్పగించిన మా ప్రియతమ నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి, వైయస్ అవినాష్ రెడ్డి కి, వైయస్ భాస్కర్ రెడ్డి కి,వైఎస్ మనోహర్ రెడ్డి కి, వైయస్ మదన్ మోహన్ రెడ్డి కి, దుష్యంత్ రెడ్డి కి, దేవిరెడ్డి శంకర్ రెడ్డి కి,సతీష్ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, బీసీ వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తాను.పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నా వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తాను. ముఖ్యంగా బీసీ వర్గాల హక్కులు, అవకాశాల కోసం మరింత శ్రమిస్తాను.నన్ను ప్రోత్సహించిన పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందనిరాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీసీ విభాగం వరప్రసాద్ తెలిపారు.

## భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి శుభాకాంక్షల వెల్లువ



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25

తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి శుభాకాంక్షల వెల్లువతెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని మోపురి దేవస్థాన చైర్మన్ మరియు ఇతర ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని, ఆయన నివాసంలో కలిసిన ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. రామగోపాల్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి రమణారెడ్డి (మోపురి దేవస్థాన చైర్మన్) ఓబుల్ రెడ్డి శ్రీనివాస రెడ్డి, ఓబుల్ రెడ్డి కృష్ణారెడ్డి, అన్నారెడ్డి చంద్రారెడ్డి,అన్నారెడ్డి బాలగంగి రెడ్డిమరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలో అనంతపురం పోస్టర్ల ఆవిష్కరణ

**- బీసీల ఐక్యతను నిరూపిద్దాం**

**- వైకాపా రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వల్లపు వరప్రసాద్**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 25

బీసీల హక్కులను సాధించేందుకు వైకాపా ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించే బీసీ గళం పోస్టర్లను రాష్ట్ర వైకాపా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ వల్లపు వరప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వల్లెపు వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర అధినాయకత్వం ఆలోచనలో భాగంగా బీసీల హక్కులను సాధించే ందుకు బీసీ గళం పేరుతో అనంతపురంలో నిర్వహించే కార్యక్రమానికి బీసీలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసి బీసీల ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైకాపా అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, అంబకపల్లి నారాయణస్వామి, మరియు ఇతర వైసీపీ నాయకులు విజయ్, మస్తాన్, శీను, నాగరాజు, వేణు మరియు ఇతర వైకాపా శ్రేణులు మరియు నాయకులు పాల్గొన్నారు

## కమల్ అమృత్ వాణి-114 శ్లోకం



ప్రేమవాక్యప్రయోగేన శత్రురపి మిత్రతాం ప్రజేత్ ।
కఠోరవచనం నిత్యం స్నేహభంగకరం భవేత్ ॥

తాత్పర్యం.ప్రేమతో మాట్లాడితే శత్రువు కూడా మిత్రుడవుతాడు.కఠిన మాటలు సంబంధాలను చెడగొడతాయి. మృదువైన మాటలు హృదయాలను గెలుస్తాయి.మాటలలో మాధుర్యం ఉండాలి .ప్రేమే బంధాలను బలపరుస్తుంది.కోపం దూరాన్ని పెంచు తుంది. సౌమ్యత జీవన సౌందర్యం.మాటలే సం బంధాలకు పునాది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## ఈనెల 26వ తేదీన "సెన్సస్ 5ఖ రన్"

- : కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- : ఆదివారం ఉదయం 06:30 గంటల నుంచి "సెన్సస్ 5ఖ రన్".. ఆర్ట్స్ కళాశాల వద్ద ప్రారంభం..
- : విద్యార్థులు, యువత, జిల్లా స్థాయి అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక ప్రజలు అందరూ ఉత్సాహంగా పాల్గొనాలి
- : జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ఓ.ఆనంద్



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 25 : – జనగణన (జవఅంబం) కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన పట్ల ప్రజలలో అవగాహన మరియు బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యంగా ఈనెల 26వ తేదీన "సెన్సస్ 5ఖ రన్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, "సెన్సస్ 5ఖ రన్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. జనగణన (జవఅంబం) కార్యక్రమంలో భాగంగా 16-04-2026 నుండి 30-04-2026 వరకు స్వీయ గణన నిర్వహించడం జరుగుతోందని, ఈ స్వీయ గణన పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు "సెన్సస్ 5ఖ రన్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.– ఈ "సెన్సస్ ౫ఖ రన్" కార్యక్రమం 26-04-2026న ఉదయం 06:30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ రన్ నగరంలోని ప్రధాన వీధుల మీదుగా 5 కిలోమీటర్ల దూరం వరకు కొనసాగుతుందన్నారు. ఆర్ట్స్ కళాశాల వద్ద ప్రారంభమై టవర్ క్లాక్, కోర్ట్ రోడ్, సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి, సప్తగిరి సర్కిల్, రాజు రోడ్, శ్రీకంఠం సర్కిల్, ౼జ బస్టాండ్, చంద్ర హాస్పిటల్ రోడ్, రైల్వే స్టేషన్ మీదుగా అన్నా కాంటీన్ వరకు వెళ్లి తిరిగి ఆర్ట్స్ కళాశాల వద్ద ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, జిల్లా స్థాయి అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక ప్రజలు అందరూ ఉత్సాహంగా పాల్గొని "సెన్సస్ 5ఖ రన్' కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన జనగణన--2027 కార్యక్రమంలో

- అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ




అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన జనగణన--2027 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుకుంటు న్నాను. ఈ కార్యక్రమంలో భాగ ంగా అధికారులు ప్రతి ఇంటి వద్దకు వచ్చి కుటుంబ సభ్యుల వివరాలను సేక రిస్తు_న్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ స్వీయ జనగణన కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలి.– ఈరోజు నేను కూడా స్వీయ జనగణన కార్యక్రమంలో పాల్గొని నా వివరాలను నమోదు చేసుకున్నాను.– అందరూ కూడా తప్పకుండా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సులభం... వేగం... ఖచ్చితమైన సమాచారం జనగణనలో మీ భాగస్వామ్యం... దేశ అభివృద్ధికి తోడ్పడుతుంది.– అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ..

## జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రతపై అవగాహనలు





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :

అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖూా ఆదేశాల మేరకు మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన చేశారు. ముఖ్యంగా స్త్రీరక్ష పోర్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంట్లో నుంచే నేరుగా జిల్లా ఎస్పీ దృష్టికి తీసికెళ్లి పరిష్కరించుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. శక్తి యాప్, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన చేశారు. ఆపదలో ఉన్న మహిళల భద్రత/ రక్షణ కోసం ప్రభుత్వం ఈ యాప్ ను రూపొందించిందని, మహిళలు తమ సెల్ ఫోన్లలో యాప్ డౌన్లోడ్ చేసుకుని ఎలా రక్షణ పొందవచ్చో తెలియజేశారు. అంతేకాకుండా... నేరాల జోలికెళ్లరాదని... అక్రమ మద్యం, మట్కా, పేకాట, గుట్కా, తదితర చట్టవ్యతిరేక కార్యపాల జోలికెళ్లొద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సైబర్ నేరాలు, గంజాయి – అనర్థాలపై చైతన్యం చేశారు.

# నీటి కుంటలు తవ్వకం ద్వారా.. ఎండిన నేలకు నూతన జీవం..

- : పశువులకు అన్ని జీవ జాతులకు తాగునీటికి మరియు పచ్చని మేత తయారీకి ఎంతో ఉపయోగం.
- : రైతన్నలకు మేలు కల్పించనున్న జలధార - జల హారతి పనులు






గుంతకల్లు (అనంతపురం), కదిలించే వార్త, ఏప్రిల్ 25 :

– వర్షపు ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైనది. నేలపై పడిన ప్రతి నీటి బొట్టుని వృథా కాకుండా భూమిలో నిల్వచేసి రైతుకు బంగారు భవిష్యత్తు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలధార – జలహారతి కార్యక్రమం అనంతపురం జిల్లాలో ప్రజలు మరియు పశు సంపదకు జీవం పోస్తోంది. ఒకప్పుడు ఎండిన మట్టిగడ్డలుగా కనిపించిన అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నక్కనదొడ్డి పంచాయతీ నరసాపురం గ్రామంలో బీడు భూములు ఇప్పుడు మళ్లీ నీటితో కళకళలాడడం జరుగుతోంది. ఇందుకు జలధార – జలహారతి కింద చేపట్టిన నీటి కుంట (డగ్ అవుట్ పాండు) తవ్వకం ఎంతగానో ఉపకరిస్తోంది. భవిష్యత్తులో నీటి కొరత తీర్చేందుకు నీటి కుంట (డగ్ అవుట్ పాండు) తవ్వకం సహకరిస్తుంది. నీటి కుంటల తవ్వకంతో గ్రామంలో రైతులు, ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.– గుంతకల్లు మండలంలోని నక్కన దొడ్డి గ్రామ పంచాయతీ పరిధిలో నీటి కుంటలు (డగ్ అవుట్ పాండు) పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నీటి కుంట 20 ఐ20ఐ2 Mt పొడువు, వెడల్పు లోతు కొలతలు తీయడానికి సుమారు రూ.1.5 లక్షలు ఉపాధి కార్మికుల కోసం ఖర్చు చేయటం జరుగుతోంది. నీటి కుంటలలో వచ్చే వర్షపు నీటిని నిల్వ చేయడం వల్ల భూగర్భ జలాలు పెంపొందించేందుకు దోహదపడుతుంది. నీటి కుంటల తవ్వకంతో భూగర్భ జలాలు పెరిగి రైతులు ఇక నీటి కోసం ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు. ఒకే పంటకే పరిమితమైన భూములు ఇక రెండో పంటకు కూడా సిద్ధమయ్యే అనువైన పరిస్థితులు ఏర్పడతాయి. నరసాపురం గ్రామంలో పని గుర్తింపు సంఖ్య 118321తో నీటి కుంట (డగ్ అవుట్ పాండు) పని చేపడుతుండగా, రవి సత్ఫలితాలను ఇవ్వనున్నాయి.– ఉపాధి హామీ పథకం ద్వారా పని చేస్తున్న కూలీలు మాట్లాడుతూ తాము చేస్తున్న ఈ పనులు వర్షపు నీటిని నిల్వ చేయడం వల్ల ఆ నీరు రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది. మాకు ఉపాధి లభించడంతో పాటు, మా గ్రామం పచ్చగా మారడం ఎంతో ఆనందంగా ఉంది" అని వారు గర్వంగా చెప్పారు.

# మహిళా జాతిని కాపాడుకుందాం.....

- పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుబ్బలక్ష్మి





అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :రోజురోజుకు తగ్గిపోతున్న మహిళా నిష్పత్తిని పెంచుకునేందుకు మహిళలే నడుము కట్టాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుబ్బలక్ష్మి పిలుపునిచ్చారు. అనంతపురం జేఎన్టీయూ వద్దనున్న కె ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగిన గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమంనకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ అనాదికాలంగా అణిచివేతకు గురవుతున్న మహిళల కు రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా లింగ వివక్ష రూపుమాపడానికి మహిళలు నడుము కట్టాలని కోరారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం ప్రపంచంలో మన భారతదేశంలోనే ఉందని సమాన హక్కులు సమానాధికారాలు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా లింగ వివక్ష నిర్మూలించ బడుతుందని తెలిపారు. మరి ముఖ్యంగా బాల్యవివాహాల వల్ల కూడా విద్య అవకాశాలు నిలిచిపోవడమే కాక మాతృ శిశు మరణాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. కుటుంబానికి మూల స్తంభమైన ఇల్లాలు ఆరోగ్యం చెనిస్తే కుటుంబ ఆరోగ్యమే నశిస్తుందన్నారు. అందువల్ల విద్యార్థులు ఇప్పటినుండే చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. అంతేగాక తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గర్భస్థ శిశు లింగ నిర్ధారణ మరియు బాల్యవివాహాల చర్యల పట్ల అప్రమత్తంగా ఉండి వారిని కాపాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లి ఆరోగ్యం కాపాడేందుకు ఆమె శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే కచ్చితంగా 21 సంవత్సరం నిండిన తర్వాత ఆడపిల్లలకు వివాహం చేయాలని బాల్యవివాహాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన కూడా చట్టం ఉందని ఆమె హెచ్చరించారు. 2030 నాటికి భారతదేశాన్ని బాల్యవివాహాల నిర్మూల లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చదువుకు ప్రాధాన్యత అందిస్తే బాల్యవివాహాలు నిర్వహించుటకు అవకాశం ఉంటుందన్నారు. బాల్య వివాహాల వల్ల ఆరోగ్య సమస్యలు ప్రాణనష్టాలు కూడా జరిగే ప్రమాదం ఉందన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడంతో పాటు వ్యక్తిగత వికాసం దెబ్బతింటుందని విద్యార్థులకు హితువు పలికారు. పేదరికం కుటుంబ సమస్యలు మరియు గృహహింస తదితరు లాంటి సామాజిక ఆర్థిక ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు. అనంతరం డెమో నాగరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ ఆదేశం మేరకు జిల్లా వ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీలు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం యొక్క ప్రాధాన్యత, అలాగే బాల్యవివాహాలు, డ్రగ్స్ వల్ల కలిగే వల్ల జరిగే అనర్థాలను ను గుర్తించి సాటి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ పథలాజిస్ట్ డా. భవాని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మీడియా మాస్ అధికారి నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, హెచ్ ఇ ఓ గంగాధర్ , డిప్యూటీ హెచ్ఈఓ వేణుగోపాల్, మానిటరింగ్ కన్సల్టెంట్ ఆషారాణి, జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ మాధవి, కేఎస్ఎన్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ నీరజ, రెడ్స్ భానుజా ఎల్ పి ఓ ఐ సి డి ఎస్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతి జిల్లా సమైక్య వివిధ ఉత్పత్తుల తయారు



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :అనంతపురం జిల్లా ప్రధాన కేంద్రంలోని ప్రశాంతి జిల్లా సమైక్య కార్యాలయం నందు శనివారం వివిధ ఉత్పత్తుల తయారు చేస్తున్న స్వయం సహాయక సభ్యులకు2రోజుల పాటు 31 మండలాల నుండి వచ్చిన సుమారు 85 మందికి పై అంశం గురించి శిక్షణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతికి అనేక పథకాలను అమలు చేస్తున్నాయని అర్హులందరు కూడా పథకాల ద్వారా లబ్ధి పొంది ఆర్థిక సాధికారత సాధించాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మహిళలు తయారు చేస్తున్న ఆహార ఉత్పత్తులు మరియు వస్తువులు బ్రాండింగ్ మరియు ప్యాకింగ్ పై శ్రద్ధ వహించి వ్యాపారం చేసుకోవడం వల్ల ఎక్కువ మొత్తంలో లాభాలు గడించడానికి అవకాశం ఉందని తెలిపారు.ప్రత్యేక ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న విశాఖపట్నం ఐ ఐ పి మదన్ మాట్లాడుతూజిల్లాలో మొట్టమొదటి సారిగా 2 రోజులు పాటు మహిళలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టినందుకు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మహిళల సాధికారతపై రూపొందించిన వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డి పి ఎం గంగాధర్, ఇండస్ట్రీ ఐ పి ఓ భువనేశ్వరి, రుక్మిణి ఎ పి ఎం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రతపై సమగ్ర అవగాహన కార్యక్రమం

- మహిళా సంరక్షణ చట్టాలపై మహిళల్లో స్పష్టమైన అవగాహన... చైతన్యం
- స్త్రీరక్ష పోర్టల్, శక్తి టీమ్ డఅత్యవసర సేవల వినియోగంపై మార్గనిర్దేశం.
- క్రైం అగనెస్ట్ ఉమెన్ నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలపై సూచనలు.





రాయదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖూాలి ఆదేశాల మేరకు... కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో ఆ సబ్ డివిజన్ సి.ఐ లు, ఎస్సైలు, తదితర పోలీస్ అధికారులు మరియు మండల స్థాయి అధికారులతో కలిసి కనేకల్లులోని చిక్కణ్ణేశ్వర ఫంక్షన్ హాలులో మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు పాల్గొని పోలీస్ శాఖ అందించిన సూచనలను ఆసక్తిగా స్వీకరించారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ముఖ్యంగా గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాల వంటి అంశాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. అలాగే... క్షేత్రస్థాయిలో మహిళల సమస్యల పరిష్కారం కోసం రూపొందించి అమలు చేస్తున్న స్త్రీరక్ష పోర్టల్ సేవలు... శక్తి యాప్ ఢ టీమ్ సేవలు మరియు మహిళల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు, పోలీస్ స్టేషన్‌లో అందించే సేవల గురించి తెలియజేశారు. స్త్రీరక్ష పోర్టల్‌లి ద్వారా నెమ్మదిగా ఇంటి నుండే సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసికెళ్లి పరిష్కరించుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారుమహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని భరోసానిచ్చారు. కుటుంబ మరియు సామాజిక స్థాయిలో మహిళల భద్రతకు అందరూ బాధ్యత వహించాలని సూచించారు. అదేవిధంగా...గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా పోలీస్ శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు వెంటనే పరిధిలోని పోలీస్ స్టేషన్ కి లేదా డయల్ 100/112 కి సమాచారం అందించాలని, తక్షణ సహాయం చేయడానికి పోలీస్ శాఖ ముందుంటుందని విజ్ఞప్తి చేశారు.



# సభ్యులు తెలిపిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- : జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**








**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :**

– అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో శనివారం జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించగా.. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశ్వర్లు, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ ఎం.కేశవరెడ్డి, ఇంచార్జి జడ్పి సిఈఓ నాగరాజునాయుడు, డిప్యూటీ సిఈఓ వెంకటసుబ్బయ్య, జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, ఆయా శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.– ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, అవి మళ్లీ పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సభ్యులు తెలిపిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. 108 అంబులెన్స్ లను నడపడంలో ఇబ్బందులు లేకుండా చూడాలని, ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆసుపత్రుల్లో మందులు కొరత ఉండరాదని, ప్రజల ప్రాణాలకు భద్రత ఇచ్చేలా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పనిచేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, ఉమ్మడి జిల్లాలో 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదు అవుతోందని, ప్రతి పంచాయతీలో పరిధిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని, వేసవి కార్యచరణ ప్రణాళిక గురించి తెలియజేయాలన్నారు. ఉరవకొండ, సింగనమల, బుక్కరాయసముద్రం, వజ్రకరూరు, తదితర మండలాల్లో ఎక్కువగా తాగునీటి సమస్య ఉందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సత్యసాయి వాటర్ స్కీం, శ్రీరామరెడ్డి తాగునీటి పథకాలకు నిధులు కేటాయిస్తున్నామని, పెండింగ్ వాటర్ యూజర్ చార్జెస్ జెడ్పీకి అందించాలన్నారు. రైతులకు మేలు చేసేలా విత్తనాలను పంపిణీ చేయాలని, సీజన్ కు ముందుగానే విత్తనాలు ఇవ్వాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. సభలో సభ్యులు తెలిపిన సమస్యలపై పరిష్కారంపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంతో అధికారులు అంతా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నార్పల సిహెచ్సి అప్గ్రేడేషన్ చేసేందుకు ప్రతిపాదనలు పంపేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.– ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ వజ్రకరూరు, కూడేరు, తదితర మండలంలో





నీటి ఎద్దడి పరిష్కరించాలని కోరారు. క్యాన్సర్ స్క్రీనింగ్ కు వెళ్ళినప్పుడు క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎలాంటి యాక్టివిటీలు జరుగుతున్నాయో అధికారులు బాధ్యతగా తనిఖీ చేయాలన్నారు. అన్ని ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్, అవసరమైన ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ వల్ల శ్రీరామరెడ్డి పథకం కింద కార్మికులకు జీతాలు చెల్లించడం జరిగిందని, సత్యసాయి వాటర్ స్కీం కార్మికులకు కూడా జీతాలు వచ్చేలా చూడాలన్నారు. గ్రామాల్లో పశువుల నీటి తొట్టెల్లో నీరు నింపాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని, శనగ, వరి, మొక్కజొన్నను సకాలంలో కొనుగోలు చేయాలని, గతంలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు.– ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులకు, రెండు రిజర్వాయర్లకు నీరు అందించడం తన కల అన్నారు. ఇందుకు సంబంధించి భూసేకరణకు 90 కోట్ల రూపాయలు అవసరం కాగా, మొదటి విడత కింద 40 కోట్ల రూపాయలు మంజూరు అయిందని, పని కూడా మొదలైందన్నారు. మరిన్ని నిధులు త్వరలోనే విడుదల అవుతాయని సీఎం హామీ ఇచ్చారన్నారు. దీని ద్వారా 20,000 ఎకరాలకు మీరు అందే అవకాశం ఉందని, తాగునీటికి కూడా ఇబ్బందులు ఉండవన్నారు. నల్లమాడ, ఓడిచెరువు, ఆమడగూరు మండలాల్లో 260 గ్రామాలు ఉన్నాయని, ఇక్కడ సిపిడబ్ల్యూ స్కీం కింద 30 ఏళ్ల కాలం నాటి పైప్లైన్లు పాడైపోయి ఉన్నాయని, దీనివల్ల నీరు అందడం లేదని, పాత వాటి స్థానంలో కొత్త పైపులు ఏర్పాటు చేయాలన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి అధికారులంతా సమావేశానికి వచ్చి ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ఓఆర్ఎస్ టెట్రా ప్యాకెట్లలో షుగర్ పరిమాణం ఎక్కువగా ఉన్నదని, దీనివల్ల డయాబెటిస్ పేషెంట్లకు హాని చేస్తుందని, పొడి పౌడర్ అందుబాటులో పెట్టాలన్నారు. ప్రతి రైతు ఇంటి మీద వాటర్ హార్వెస్టింగ్ ప్లాంట్, ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఇంతకుముందు వేరుశనగ కొనుగోలు రెండు లక్షల క్వింటాళ్లకు గాను 1.55 లక్షల క్వింటాళ్లు జరిగిందని, అలాకాకుండా మొత్తం 2 లక్షల క్వింటాళ్ల వరకు ప్రొక్యూర్మెంట్ చేయాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో సిజేరియన్ ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా దృష్టి పెట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.– ఈ సందర్భంగా అనంతపురం రూరల్ జెడ్పిటిసి మాట్లాడుతూ ఆర్డిటి ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ కు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిజిహెచ్ లో బిపి, షుగర్ టాబ్లెట్లు, ఇతర మందులు బయటకు రాసిస్తున్నారని, సీరియస్ గా ఉన్న రోగులకు గట్టిగా చికిత్స అందించడం లేదని, ఇతర ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నారన్నారు. 108 అంబులెన్స్ నడిరోడ్డు మీద ఆగిపోతున్నాయని, అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎంఆర్ఐ, సిటీ స్కాన్లకు ఒకే ధర ఉండేలా చూడాలన్నారు. పీఏబీఆర్ నుంచి పైప్లైన్ పూర్తి చేయాలని, రూరల్ లో నీటి కొరత తీర్చాలన్నారు. లేపాక్షి జెడ్పిటిసి మాట్లాడుతూ హిందూపురం జిల్లా ఆస్పత్రిలో గైనకాలజీ విభాగం అధ్వాన్నంగా ఉందని, డెలివరీకి అనంతపురం రిఫర్ చేస్తున్నారని, అక్కడ గైనకాలజిస్టను ఏర్పాటు చేయాలన్నారు. నార్పల జడ్పిటిసి నాగరత్నమ్మ మాట్లాడుతూ నార్పల ఆసుపత్రికి గర్భవతులు వస్తున్నారని, అక్కడ స్కానింగ్ మిషన్ వృధాగా ఉందని, గైనకాలజిస్ట్ ని నియమించాలన్నారు. నార్పల మండలంలో కుక్కలు మరియు కోతుల కాటుకి చాలామంది గురవుతున్నారని, కుక్క కాటుకి రేబిస్ వ్యాక్సిన్ అన్ని మండలాల్లో అందుబాటులో ఉంచాలని కోరారు. జిజిహెచ్ లో గర్భవతులకు, ఆశ వర్కర్లకు ప్రత్యేక గది కూర్చునేందుకు ఏర్పాటు చేయాలన్నారు. మండలంలో నీటి సమస్య లేకుండా చూడాలని, చేతిపంపులు మరమ్మత్తులు చేయాలన్నారు. గోరంట్ల జడ్పిటిసి మాట్లాడుతూ అధికారుల వద్దకు వెళితే గౌరవం ఇవ్వడం లేదన్నారు. హనీ ట్రాప్ వ్యవహారంలో బలవుతున్న అమాయకులను కాపాడాలని, ఇందులో ఎంత పెద్ద వారున్నా చర్యలు తీసుకోవాలన్నారు. బుక్కరాయసముద్రం జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలో 23 గ్రామాల్లో నీటి ఎద్దడి ఉందని, ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట బోర్లు వేయించాలని, అంగన్వాడీ కేంద్రాలకు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, నీటి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. ముదిగుబ్బ ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని, ఏబిపల్లి తండా, గట్టుపల్లితండా, కొండగట్టు పల్లి పంచాయతీలో తాగునీటిని అందించాలన్నారు. కనగానపల్లి జడ్పిటిసి మాట్లాడుతూ రామగిరి, కనగానపల్లి మండలాల్లో సత్యసాయి వాటర్ స్కీమ్ కింద వారం పది రోజులకు ఇస్తున్నారని, ప్రతిరోజు అవసరమైన నీటిని సరఫరా చేయాలన్నారు. హంద్రీనీవా కాలవ లైనింగ్ చేయడం వల్ల బోర్లు ఎండిపోయాయని, చిన్న కాలువలను పూర్తి చేయాలని, పేరూరు డ్యామ్ కి నీరు ఇవ్వాలన్నారు. బ్రహ్మసముద్రం ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో ఆరు నెలలుగా శ్రీరామరెడ్డి పథకం కింద తాగునీరు సరిగా రావడం లేదని, సమస్యను పరిష్కరించాలన్నారు. రొద్దం జెడ్పిటిసి మాట్లాడుతూ మండలంలోని కొత్తచెరువుకట్ట తెగిపోయి మూడేళ్లు అయిందని, ఇంతవరకు చర్యలు తీసుకోలేదని, అవసరమైన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనన్నారు. వజ్రకరూరు ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని కొనకొండ్ల, ఛాయాపురం, వెంకటంపల్లి చిన్నతండా, పెద్ద తండా, గొల్లపాలెం, పిసిప్యాపిలిలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, తాగడానికి మంచినీరు ఇవ్వాలని, మండలానికి రెగ్యులర్ ఎంపీడీవో నియమించాలని కోరారు. గుమ్మగట్ట ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో గౌనికుంట, పూలకుంట, తదితర గ్రామాల్లో నీటి సమస్యను పరిష్కరించాలని, ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వాలన్నారు. నల్లమాడ జడ్పిటిసి మాట్లాడుతూ నియోజకవర్గంలో 193 చెరువులకు నీటిని సరఫరా చేయాలని, ఈ ఏడాది ఎల్ నినో వచ్చే అవకాశం ఉండడంతో తగిన నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. లేపాక్షి జెడ్పిటిసి మాట్లాడుతూ పశు రైతులకు అవసరమైన పశుగ్రాసం, దానా పూర్తి సబ్సిడీతో అందించాలన్నారు.

**- ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు ఆయా శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.**



## ఆపరేషన్ "వజ్రప్రహార్" లో భాగంగా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ ఁ సెర్చ్ ఆపరేషన్ లు

**- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు క్షుణ్ణంగా తనిఖీలు**



**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :** పాత కేసుల్లో నిందితులతో మాట్లాడి గంజాయి, దొంగతనాలు, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళితే గట్టిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఆయా పోలీసులు గౌరవ రాష్ట్ర ఐ+ూ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ×ూూ. ఉత్తర్వుల మేరకు ఈగల్ చీఫ్ ఁ ×+ూ శ్రీ ఆకే రవి కృష్ణ ×ూూ. పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ×ూూ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఈరోజు కార్డెన్ ఁ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ ఆపరేషన్ లో ఆయా పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్లు కలిసి గుర్తించిన ఈ హాట్స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేశారు. ఆయా ప్రాంతాలు, కాలనీలలో పార్క్ చేసిన వాహనాలపై తనిఖీలు చేశారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, తదితర వాహనాల రికార్డులు, పత్రాలు పరిశీలించి పత్రాలు సరిగా లేని వాహనాలను సీజ్ చేశారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారణ చేపట్టారు.పాత కేసుల్లో ఉన్న నేరస్తుల కదలికలపై సమాచారం సేకరించారు. అక్రమ కార్యకలాపాలపై నిఘా ఉంచారు. ఆయా పోలీసులు స్థానికులతో సమావేశమై మాట్లాడారు... జిల్లాలో శాంతి భద్రతలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేపట్టామన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, దొంగతనాలు, రౌడీ కార్యకలాపాలు మరియు ఇతర చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత పంథా కొనసాగించాలనుకుంటే షీట్లు ఓపెన్ చేసి ప్రత్యేక నిఘా కొనసాగించి చట్టపరంగా గట్టి చర్యలు ఉంటాయన్నారు. ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ముఖ్యంగా యువత మేల్కోవాలి. ఒకసారి పెడదోవను ఎంచుకుంటే ఆ కుటుంబాలు ఎలా నాశనమౌతాయో గుర్తించాలి. మాదకద్రవ్యాల వినియోగం భవిష్యత్తును నాశనం చేస్తుందని,



విద్య, ఉద్యోగం మరియు కుటుంబ అభివృద్ధి మరియు ఆరోగ్య పరిస్థితులపై ప్రభావితం చేస్తుందని వివరించారు. యువత మాదకద్రవ్యాలను వదిలి సానుకూల మార్గంలో జీవించాలి. ఇది వ్యక్తిగత భవిష్యత్తు, కుటుంబం మరియు సమాజం కోసం అవసరం. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రతి వ్యక్తి పాత్ర కీలకం. గంజాయిని అరికట్టడం మనకెందుకులే అనే భావనను విడనాడాలి. సమాజంలో పరివర్తన మరియు బాధ్యతాయుతమైన జీవనశైలిని ప్రేరేపించడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి. అదేవిధంగా... ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి " ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ " నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ జూూ+ూజు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.



## 1½ KG, గంజాయి, రూ. 16,30,500/- విలువ చేసే కారు, మూడు సెల్ ఫోన్ లు స్వాధీనం... అంతర్రాష్ట్ర గంజాయి విక్రేత అరెస్ట్

**- కూడేరు సి.ఐ జి.రాజు**



కూడేరు, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :నిందితుడి వివరాలు: గట్టు శివదత్త, వయస్సు 32 సం.లు, తండ్రి ఇందిరా నగర్, తాడిపత్రి పట్టణంకేసుల వివరాలు:Cr.No.48/2026 U/s 8(C),20(b)(ii)(B) శీట NDPS Act 1985 of Kuderu UPS నేపథ్యం: ప్రస్తుతం అరెస్టు చేసిన గట్టు శివదత్త చెడు వ్యసనాలకు బానిసయ్యి సులభంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో గంజాయిని కొని కర్నాటకలోని బళ్ళారి కి తీసుకుని వెళ్ళి తెలిసిన వారికి ఎక్కువ రేటుకు అమ్మి డబ్బులు సంపాదించుకునేవాడు. అరెస్ట్ వివరాలు:జిల్లా ూూ శ్రీ పి.జగదీష్ ×ూూ ఆదేశాల మేరకు... గుంతకల్ SDPO ఏ.శ్రీనివాస్ పర్యవేక్షణలో కూడేరు సి.ఐ +.రాజు కు గంజాయి అక్రమ రవాణా చేసే దొంగ గురించి రాబడిన సమాచారము మేరకు తన సిబ్బందితో కలసి 24.04.2026 సాయంత్రం శివారెడ్డి గార్డెన్ ముందర అరెస్టు చేశారు. ఇతని నుండీ 1½ ఖ+, గంజాయి, రూ.15,00,000/- విలువ చేసే కారు, రూ.95,000/- లు విలువ చేసే మూడు సెల్ ఫోన్ లు మొత్తం రూ.16,30,500/- లు విలువ చేసే ప్రాపర్టీ రికవరీ చేశారు.

# "బీసీ గళం" ను విజయవంతం చేయండి..

**- "బీసీ గళం" సభాస్థలిని పరిశీలించిన వైయస్సార్ సీపీ నేతలు..**



**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :**

కూటమి ప్రభుత్వం బీసీ లపై చేపడుతున్న నిర్లక్ష్యం, నిరంకుశ ధోరణిని నిరసిస్తూ వైయస్సార్ సీపీ బీసీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలోని కలితకళా పరిషత్ నందు "బీసీ గళం" సభ నిర్వహించనున్న విషయం తదితమే.. సందర్భంగా శనివారం సాయంత్రం అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, రమేష్ యాదవ్, భరత్, బీసీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, వైయస్సార్ సీపీ నాయకులతో కలిసి లలితకళా పరిషత్ లో చేపడుతున్న బీసీ గళం సభకు సంబంధించిన పనులను పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ





కూటమి ప్రభుత్వం బీసీ ల పట్ల చేస్తున్న నిరంకుశ ధోరణికి నిరసనగా చేపడుతున్న "బీసీ గళం" సభకు రాయలసీమ జోనల్ నలుమూలల నుండి పెద్దఎత్తున ప్రజలు, నాయకులు, మేధావులు హాజరై బీసీ ల గళం విప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మీసాల రంగన్న, పుల్లన్న, రిలాక్స్ నాగరాజు, దేవేంద్ర, సగర నవీన్, అమర్నాథ్, కిరణ్, అంజి, వినీత్, వంశీ గణేష్, సంపంగి గోవర్ధన్, చంద్ర, బెస్త వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా నిర్మూలన పై వైద్య ఆరోగ్య శాఖ ర్యాలీ నిర్వహణ

- థీమ్: "మలేరియా నిర్మూలన దిశగా : ఇప్పుడు మనం సాధించగలం
- ఇప్పుడు మనం తప్పక సాధించాలి"
- జిల్లా మలేరియా అధికారి ఓబులు




**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :** అనంతపురం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మునిసిపాలిటీలు, నగరపాలక సంస్థలలో మలేరియా నిర్మూలనపై అవగాహన ర్యాలీలు, సభలు,సమావేశాలు, జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. అనంతపురం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి జిల్లా మలేరియా అధికారి ఓబులు జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2027 సంవత్సరం చివరి నాటికి సున్నా మలేరియా కేసులు, 2030 సంవత్సరం చివరి నాటికి అంచలంచలుగా పూర్తిగా అంతమొందిచాలని మన ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. జిల్లాలో మలేరియా ప్రభావిత ప్రాంతాలను సమస్యాత్మక ప్రాంతాలుగా పరిగణించి గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో, సమన్వయంతో ఆరోగ్య సిబ్బంది ముందస్తు వ్యాధి నివారణ చర్యలు చేపట్టి రాబోవు దినములలో మలేరియా



వ్యాధిని అంతమొందించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. జూన్ మాసం అంతా మలేరియా నివారణ మాసోత్సవాలు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నిర్వహించడం జరుగుతుంది అని చెప్పారు. ప్రతి వారము ప్రజలంతా డ్రైడే పాటించాలని నీటి వనరులలోని లార్వాను తొలగించి పెద్ద దోమలు తయారు కాకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా వెక్టార్ కంట్రోల్ హైజిన్ లో భాగంగా ఆరోగ్య కార్యదర్శి గుర్తించిన శానిటేషన్ సమస్యను వార్డు మరియు పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య సిబ్బంది చేత శుభ్రపరిచి దోమలు వృద్ధి కాకుండా అరికట్టడానికి కృషి చేయాలి. అదేవిధంగా మలేరియా వ్యాధిని సమూలంగా అంతమొంది దచడానికి అన్ని ప్రభుత్వ, స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా సహాయ సహకారాలతో జిల్లాను మలేరియా రహిత జిల్లాగా చేయటానికి చేయటానికి ఉన్న వనరులన్నింటిని ఉపయోగించుకొని వ్యాధి నిరోధక చర్యలు చేపట్టడానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా మాస్ మీడియా అధికారి నాగరాజు మాట్లాడుతూ మన రాష్ట్రంలో మూడు జిల్లాలలో మాత్రమే మలేరియా కేసులు నమోదు కావడంలేదని అలాగే మన జిల్లాలో కూడా కేసులు నమోదు కాకుండా కృషి చేయాలని సూచించారు. అనంతరం ర్యాలీ కొనసాగింది చిన్న దోమ -పెద్ద ప్రమాదం, దోమ పుట్టరాదు- దోమ కుట్టరాదు, పరిసరాల పరిశుభ్రత -మన అందరి బాధ్యత, దోమతెరలు వాడండి- దోమ కాటు నుండి రక్షణ పొందండి,మన పంతం- మలేరియా అంతం అనే నినాదాలతో తెలుగు తల్లి విగ్రహం వరకు సాగి ప్రభుత్వ




ఆసుపత్రి కూడలి నందు మానవహారంగా ఏర్పడి మలేరియాను నిర్మూలించడంలో తన వంతు బాధ్యత నెరవేరుస్తామని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారులు లక్ష్మీనారాయణ, ఎజూ గంగాధర్, ఇంచార్జి సహాయ మలేరియా అధికారి మద్దయ్య, అర్బన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి అబ్దుల్ మునాఫ్, మలేరియా కార్యాలయ సిబ్బంది నూర్ భాషా శ్రీధర్ మూర్తి, రమేష్ బాబు, రాఘవేందర్ రెడ్డి,లోకేశ్వర్ రెడ్డి, మధుసూదన్, DY .HEO వెంకటేష్ ,ఆదిల్ భాష, డెమో సిబ్బంది మరియు మలేరియా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అనంతపురం నగరపాలక సంస్థ

- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించాలి




**అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :** కమీషనర్ శ్రీజస్వంత రావు ఆదేశాలను అనుసరించి, నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించేందుకు అనంతపురం నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి మరియు ప్రజల ఆరోగ్యానికి హానికరమని దృష్టిలో ఉంచుకుని, నగరంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు.ఈ క్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మరియు శానిటేషన్ సెక్రటరీలను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి నగరంలోని 4వ సర్కిల్ పరిధిలో వేణుగోపాల్ నగరు మరియు 3వ సర్కిల్ పరిధిలో రాజు రోడ్డు కమల నగర్ మరియు అశోక్ నగర్ వ్యాపార సముదాయాలలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ ప్రదేశాలలో దుకాణాలు, వ్యాపార సంస్థలు, హోటళ్లు మరియు స్ట్రీట్ వెండర్లు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా సుమారు 22 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీనం చేసుకొని, సంబంధిత వ్యాపారులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రూ. 22,250/- జరిమానా విధించడం జరిగింది.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించి వాటిని మురికి కాలువలలో వేయడం వల్ల కాలువలు మూసుకుపోయి, పారిశుద్ధ్య పనులు నిర్వహించడంలో కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనివల్ల నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రతికూల ప్రభావం పడుతోంది.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు, మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది. అందువల్ల ప్రజలు, వ్యాపారులు మరియు స్ట్రీట్ వెండర్లు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి పర్యావరణహిత






ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని కమీషనర్ గారు సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ చర్యలకు నగర ప్రజలందరూ సహకరించి, స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన నగర నిర్మాణానికి తోడ్పడాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో నరసింహులు, ఎం.హెచ్.ఓ (×/ఎ), శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు విజయ్ కుమార్, ఆంజనేయులు, గోపాల్, నాగరాజు, గానే నాయక్, శివయ్య శానిటేషన్ సెక్రటరీలు సాయినాథ్, హరి,వెంకటయ్య,శ్రీదేవి వసుంధర, ప్రదీప్, ఇస్మాయిల్, భాస్కర్ మేస్త్రీలు నాగేంద్ర,మురళి, రవీంద్ర పాల్గొన్నారు.




## శ్రీ సత్యసాయి జిల్లాలో ఘనంగా 'ప్రపంచ మలేరియా దినోత్సవం'






పుట్టపర్తి, కదిలించే వార్త, ఏప్రిల్ 25 : ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు శనివారం పుట్టపర్తిలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కె. చెన్నారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఐవీడనూ కార్యాలయం నుండి్ జంక్షన్ కూడలి వరకు ఈ ర్యాలీ కొనసాగింది.2030 నాటికి మలేరియా రహిత సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా అడుగులు వేయాలి."ఇప్పుడు మనం సాధించగలం.ఇప్పుడు మనం తప్పక సాధించాలి" అనే నేపథ్యంతో ప్రజల్లో అవగాహన కల్పించారు.జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (గ్రాఎజం), పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి, కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ మలేరియా అధికారి ఆర్. లక్ష్మీ నాయక్, ఐవీడనూ మరియు ఐమీ కార్యాలయ సిబ్బంది, విజ్ఞాన్ నర్సింగ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్యాస్, పెట్రోల్ కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు శ్రీ సత్యసాయి జిల్లాలో పెట్రోల్, డీజిల్ మరియు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి పౌరసరఫరాల శాఖ అధికారులు, పెట్రోల్ మరియు గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లతో జెసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాకు సంబంధించి బ్యాక్ లాగ్ రీఫిల్ సిలిండర్ల లోడ్లను పెంచి, వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా చూడాలి. బుక్ చేసుకున్న క్రమాన్ని బట్టి (ముందు వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత) పంపిణీ జరగాలి. గ్యాస్ డెలివరీ బాయ్స్ అదనపు ఛార్జీలు వసూలు చేసినా, ప్రవర్తన సరిగా లేకపోయినా సంబంధిత ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడితే నిత్యావసర సరుకుల చట్టం-1955 ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు.రేషన్ బియ్యం నాణ్యతపై వినియోగదారుల సంతృప్తిని పెంచాలి. కొత్త బియ్యం వండుకునే విధానంపై ప్రతి రేషన్ షాపు వద్ద బ్యానర్లు/పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించాలి.రాబోయే రెండు నెలలకు సరిపడా రేషన్ సరుకులను పంపిణీ చేయనున్నందున, మీూ పాయింట్ ఇంచార్జులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి.రేషన్ సరుకులు తక్కువ ఇచ్చినా, నాణ్యత లేకపోయినా టోల్ ఫ్రీ నంబర్ 08555- 288566 కు ఫిర్యాదు చేయవచ్చు. గ్యాస్ ధర కంటే ఎక్కువ డిమాండ్ చేస్తే ౠ= కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాన్ని తెలియజేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారులు, డిప్యూటీ తహశీల్దార్లు, మరియు చమురు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్




పుట్టపర్తి, కదిలించే వార్త, ఏప్రిల్ 25: జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ శనివారం పుట్టపర్తి నగర పంచాయతీ పరిధిలోని ప్రశాంతి గ్రామం-9 వార్డు సచివాలయాన్ని (వార్డులు 18, 19 ఏ 20) ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సచివాలయంలోని వివిధ రికార్డులను,




హాజరు పట్టికలను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది విధి నిర్వహణ తీరుపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలు ప్రజలకు నిర్ణీత కాలపరిమితిలో అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ లక్ష్యం నెరవేరేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు.సచివాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి వినతులపై సానుకూలంగా స్పందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.ఈ తనిఖీలో స్థానిక అధికారులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో మున్సిపల్ అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష నిర్వాహించిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 25 :** కలెక్టరేట్ లోని మినీ కన్ఫారెన్స్ హాలు నందు శ్రీ సత్యసాయి జిల్లాలోని మున్సిపాలిటీలు మరియు నగర పంచాయతీల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, పారిశుధ్యం మరియు పౌర సేవలపై జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ గారు శనివారం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పుట్టపర్తి, ధర్మవరం, పెనుకొండ మున్సిపాలిటీలతో పాటు జిల్లావ్యాప్తంగా సాగుతున్న ప్రజా ఆరోగ్య ఇంజనీరింగ్ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. జిల్లాలోని 6 నియోజకవర్గాల్లో మొత్తం రూ. 760.59 కోట్ల వ్యయంతో మంచినీటి సరఫరా మరియు మురుగునీటి నిర్వహణ పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా పుట్టపర్తి (రూ. 139.56 కోట్లు) ధర్మవరం నియోజకవర్గం (రూ. 74.68) కోట్లు కదిరి నియోజకవర్గంరూ. (54.95) కోట్లు పెనుగొండ నియోజకవర్గం రూ(103.67) కోట్లు మడకసిర నియోజకవర్గం రూ. (122.57) కోట్లు హిందూపురం (రూ. 265.16 కోట్లు) నియోజకవర్గాల్లో భారీ పనులు సాగుతున్నాయి.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్‌ను మెరుగుపరచడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. పుట్టపర్తిలో 7,280 మార్కులు, ధర్మవరంలో 8,522 మార్కులు లక్ష్యంగా నిర్దేశించారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వార్డుల సంఖ్యను పెంచడం జరిగింది. ధర్మవరం: 40 నుండి 48 వార్డులకు పెంపు.పుట్టపర్తి: 20 నుండి 28 వార్డులకు పెంపు (మే 30న తుది నోటిఫికేషన్). పెనుకొండ: 20 నుండి 23 వార్డులకు పెంపు.వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, అమృత్



(AMRUT) 1.0 ,2.0 పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మురుగునీటి కాల్వల పూడికతీత పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టాలన్నారు.పట్టణాల్లోని ప్రధాన చెరువుల (ఎనుములపల్లి, సాహెబ్ చెరువు, ఘనసముద్రం) పునరుద్ధరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించారు.'ౠాజవీమీా' యాప్ ద్వారా ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్లు,వీజూహీూ పిడి నాగరాజు,జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారి శ్రీ లక్ష్మి,సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710